# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ బుధవారం | 23 జూలై 2025 | ■ 14 పేజీలు




## మంచిర్యా జిల్లాలో
# కుండపోత

మంచిర్యాల జిల్లాలో మంగళవారం మందమర్రి, బెల్లంపల్లి, నస్పూర్, హాజీపూర్ మండలాల్లో పదిహేను నిమిషాలపాటు భారీ వర్షం కురిసింది. వేలాల గ్రామంలో పిడుగుపాటుకు రైతు మల్లేష్‌కు చెందిన ఎద్దు మృతి చెందింది.. తాటివనంపై పిడుగు పడి మంటలు చెలరేగాయి.



7లో

# కల్లు కాదు.. కాలకూటం

- పేద కుటుంబాల్లో 'కల్తీ' కల్లుకల్లోలం..
- బాసర కేంద్రంగా జోరుగా 'కల్తీ' దందా
- హైదరాబాద్ ఘటన నేపథ్యంలో నిఘా
- రసాయన పౌడర్‌ను నీటిలో కలిపి వందల లీటర్ల కల్తీకల్లు తయారు చేస్తున్న ఘనులు..
- గ్రామాల్లో విచ్చలవిడిగా విక్రయాలు
- దాడులు చేసినా మారని తీరు
- ఉమ్మడి జిల్లాలో కల్లు దుకాణాలు, డిపోలపై ఎక్సైజ్ శాఖ అధికారుల నిఘా

నిర్మల్ జిల్లా బాసర కేంద్రంగా గ్రామీణ ప్రాంతాల్లో కల్తీ కల్లు విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. పొద్దంతా పని చేసి అలసిన కష్టజీవులు తమ అలసటను అధిగమించేందుకు కల్లు తాగుతుంటారు. దీనిని అదనుగా భావిస్తున్న పలువురు కల్లు వ్యాపారులు మత్తు పదార్థాలతో కృత్రిమ కల్లును తయారు చేస్తూ ప్రజలకు అంటగడుతున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో కల్తీ కల్లుకు యువకులు, కూలీలు బానిసలవుతున్నారు. తెలిసీ తెలియని వయసులో కల్లు తాగడం అలవాటుకు చేసుకొని మత్తుకు బానిసలవుతున్నారు. గతంలో గ్రామాల్లో స్వచ్ఛమైన కల్లు లభించేది. ఇప్పుడు అంతటా కల్తీ కల్లే రాజ్యమేలుతోంది. దీనికి అలవాటు పడిన వారు మానసికంగా, శారీరకంగా కుంగిపోతున్నారు. దీంతో చిన్న వయసులోనే మోకాళ్లు, కీళ్ల నొప్పులు, బుద్ధి మందగించడం, బీపీ, షుగర్ లాంటి వ్యాధుల బారిన పడుతున్నారు. కొన్ని సందర్భాల్లో మత్తులో ఏం చేస్తున్నారో తెలియక పిచ్చిగా ప్రవర్తిస్తున్నారు. ఈ కల్తీ కల్లు దొరకని సమయంలో మానసికంగా కుంగిపోయి ఆసుపత్రుల పాలైన ఘటనలూ అనేకం ఉన్నాయి. కల్తీ కల్లు విక్రయాలు జోరుగా సాగుతున్నా ఎక్సైజ్ శాఖ 'మాములు'గానే తీసుకుంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.



14

## ఆ జీవో అమలు చేస్తే
# మొదటి రాజీనామా నాదే..!

- ప్రతిపక్షాలు ఆదివాసీలను తప్పుదోవ పట్టిస్తున్నాయి..
- ముఖ్యమంత్రి ప్రకటించిన అసవసరంగా గందరగోళం సృష్టిస్తున్నాయి
- కుమ్రంభీం కన్జర్వేషన్ పాపం బీఆర్ఎస్‌దే
- రాజకీయ లబ్ధి కోసం ఆదివాసీలను రెచ్చగొట్టొద్దు
- ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

తెలంగాణలోని కవ్వాల్ టైగర్ రిజర్వ్‌ను మహారాష్ట్రలోని తడోబా అంధేరి టైగర్ రిజర్వ్‌తో కలిపే టైగర్ కారిడార్ ప్రాంతాన్ని కుమ్రంభీం కన్జర్వేషన్ రిజర్వ్‌గా ఏర్పాటు చేసేందుకు ఉద్దేశించిన జీవో 49ను గిరిజనుల ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం నిలిపి వేసిందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నంత కాలం జీవో అమలు కాదన్నారు. ఒక వేల ఆ జీవో అమలు చేస్తే ఎమ్మెల్యే పదవికి మొదటగా తానే ఆదివాసీల పక్షాన రాజీనామా చేస్తానని ప్రకటించారు. జీవో నిలిపి వేతపై ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేలు అనవసర రాద్ధాంతం చేయడం సబబు కాదన్నారు.

# విధుల్లో సమయపాలన పాటించాలి



10

ప్రతి ఒక్క వార్డుకు పోలీసు అధికారులకు కేటాయించి అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేయాలని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. రానున్న పంచాయతీ, మున్సిపాలిటీ ఎన్నికలకు సంసిద్ధమై ఉండాలన్నారు. మంగళవారం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నమోదైన కేసులు, కేసుల దర్యాప్తుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క వార్డుకు విలేజ్ పోలీస్ ఆఫీసర్‌ను కేటాయించి సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకొని అసాంఘిక కార్యకలాపాలపై దృష్టి పెట్టాలన్నారు.



2

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో
# మెరుగైన వైద్య సేవలు

- ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆస్పత్రుల్లో వైద్య సేవలు
- నిలకడగా విద్యార్థిని ఆరోగ్య పరిస్థితి
- అవాస్తవాలు ప్రచారం చేయవద్దు..
- మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్

# అశ్రునయనాల మధ్య జవాన్‌కు వీడ్కోలు



# బాలుడి ప్రాణాలు తీసిన శనిగలు



- గొంతులో ఇరుక్కుని ఊపిరాడక మృతి
- కుమ్రంభీం జిల్లా మండలం కౌటాల కినికిలో కౌటాల

# పిడుగు పడి రైతు మృతి

- ఎండ్ల బండిపై పడిన పిడుగు భార్య, కుమారుడికి తప్పిన ప్రమాదం
- కౌటాల మండలంలో తలోడి గ్రామంలో ఘటన - వివరాలు8లో



## ప్రభుత్వ ఆసుపత్రులలో
# మెరుగైన వైద్య సేవలు

- ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రభత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్య సేవలు
- గిరిజన బాలికల వసతి గృహ విద్యార్థినులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్న కలెక్టర్
- విద్యార్థినిలు ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది
- అవాస్తవాలు ప్రచారం చేయవద్దు..
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల, జూలై 22 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మాత శిశు ఆసుపత్రిని సందర్శించి చికిత్స పొందుతున్న గిరిజన బాలికల వసతి గృహ విద్యార్థినులకు అందుతున్న సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలికల వసతి గృహంలో విద్యనభ్యసిస్తున్న బి. తరుణి (8వ తరగతి) జ్వరంతో, బి. రేవతి (6వ తరగతి) టాన్సిలైటిస్‌తో కూడిన జ్వరంతో బాధపడుతుండగా మాతా శిశు ఆసుపత్రిలో చేర్పించి వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థినిలు ఇద్దరి ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందని, వీరితోపాటు మరి కొంత మంది వైద్య సేవలు పొందుతున్నారని తెలిపారు. కొంత మంది ఉద్దేశపూర్వకంగా కలుషిత ఆహారం తినడం వల్ల ఇలా జరిగిందని అవాస్తవాలు ప్రచారం చేసి గందరగోళం సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని, మీడియా ప్రతినిధులు ప్రజలకు వాస్తవ సమాచారాన్ని అందించాలని తెలిపారు. విద్యార్థినులకు అందిస్తున్న వైద్య సేవలను ఎ.టి.డి.ఓ., పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. అవాస్తవ, అనాలోచిత చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జనార్ధన్,సూపరిండెంట్ హరిశ్చంద్రారెడ్డి, ఆర్ఎంఓ. శ్రీధర్, వైద్యాధికారులు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అటవీ ప్రాంత ప్రజలకు మెరుగైన వసతులు కల్పించాలి





### జిల్లా స్థాయి అటవీ కమిటీ అధికారుల సమీక్షా సమావేశంలో నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, జూలై 22 (ప్రభాత సమాచారం)**

జిల్లాలోని అటవీ ప్రాంత ప్రజలందరికీ మెరుగైన వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశం మందిరంలో జిల్లా స్థాయి అటవీ కమిటీ (డిఎల్‌సి) సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అటవీ, గిరిజన ప్రాంత ప్రజలకు మెరుగైన రవాణా, మౌలిక సదుపాయాలను కల్పిం చే దిశగా అధి కారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా ప్రాంతాల్లో చేపట్టే అభివృద్ధి పనులు, ప్రాజెక్టులకు అటవీ శాఖ అధికారులు సహకరించాలని చెప్పారు. మెరుగైన వసతుల కల్పన ద్వారా అటవీ ప్రాంత ప్రజల అభివృద్ధి సాధ్య పడుతుందని అన్నారు. మెరుగైన రోడ్డు, రవాణా సౌకర్యాలు కల్పించడం ద్వారా జిల్లా కేంద్రానికి, మండలానికి కనెక్టివిటీ పెరుగుతుందని పేర్కొన్నారు. అటవీ ప్రాంతాలలో అభివృద్ధి పనులు చేపట్టే ముందు సంబంధిత శాఖల అధికారులు పరివేష్ పోర్టల్‌లో అనుమతులు తీసుకోవాలన్నారు. అలాగే కడెం మండలం మైసంపేట్ పునరావాస గ్రామ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి కుటుంబానికి మనీ ప్యాకేజీ, అటవీ హక్కుల చట్టం కింద సాగుభూములు అందించే ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. పునరావాస గ్రామాన్ని అన్ని అంశాల్లో అభివృద్ధి చేసేందుకు పటిష్ట చర్యలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డిఎఫ్ఓ నాగిని భాను, ఆర్డిఓ రత్నకళ్యాణి, రెవెన్యూ, ఇంజనీరింగ్ శాఖల అధికారు లు, సిబ్బంది, పాల్గొన్నారు.



## అశ్రునయనాల మధ్య
# జవాన్‌కు కన్నీటి వీడ్కోలు

### అంత్యక్రియల్లో పాల్గొన్న గ్రామస్తులు, పలువురు రాజకీయ నాయకులు,

**బజార్‌హత్నూర్, జూలై 22 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లా బజార్‌హత్నూర్ మండలంలోని వర్తమన్నూర్ గ్రామానికి చెందిన నలువల విజయ్-సుగుణ దంపతుల కుమారుడు నలువల ఆకాష్. అతను అస్సాం రైఫిల్స్ రెజిమెంట్‌లో శిక్షణలో భాగంగా 20 కిలోమీటర్ల పరుగులో డీ హైడ్రేషన్‌కు గురి కావడంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. మంగళవారం ఆకాష్ పార్థివ దేహం ఇచ్చోడకు రావడంతో ఇచ్చోడ సార్ప్ గార్డెన్ నుండి ఆడే గామా, పిప్రి గ్రామాల మీదుగా వర్త మన్నూర్ వరకు వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజలు అంతిమయాత్ర పార్థివ దేహం వెంట జాతీయ జెండాలను చేత పట్టుకుని పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ అంతిమ యాత్రలో కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆడే గజేందర్ పాల్గొని మృతుని కుటుంబానికి తన వంతుగా రూ.50 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబంలో పుట్టి దేశానికి సేవ చేయాలన్న గొప్ప ఆలోచనతో ఉద్యోగం సాధించి దేశ సేవలో ప్రాణాలు విడవడం చాలా బాధాకరమని అన్నారు. ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి జవాన్ కుటుంబానికి అండగా ఉంటానని వారికి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఆకాష్ మృత దేహాన్ని కడసారి చూపు చూసేందుకు వివిధ గ్రామాల నుంచి భారీగా తరలి వచ్చి నివాళులు అర్పించారు. ఈ అంతిమ యాత్రలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు, యువకులు, అధికారులు, రాజకీయ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# సీఆర్టీ పోస్టులకు దరఖాస్తుల వెల్లువ

**ఆసిఫాబాద్, జూలై 22 (ప్రభాత సమాచారం)**

గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలో సీఆర్టీల నియామకానికి దరఖాస్తులు వెలువెత్తుతున్నాయి. ఈనెల 27న సీఆర్టీ ఎంపిక కోసం పరీక్ష నిర్వహించనున్నారు. బుధవారం దరఖాస్తుల స్వీకరణ ముగియనుంది. ఇప్పటివరకు 500 పైగా దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు.



## ఎన్నికల లబ్ధి కోసమే జీవో 49ను
# తాత్కాలికంగా నిలిపివేశారు
### ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి

**ఆసిఫాబాద్, జూలై 22 (ప్రభాత సమాచారం)**

వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందడానికి 49 జీవో పై కాంగ్రెస్ సర్కారు డ్రామాలు చేస్తోందని ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు 49 జీవో రద్దు కాలేదని.. ఎన్నికల కోసం తాత్కాలికంగా నిలిపివేశారని, ఇది కంటితుడుపు చర్యగా ఆమె అభివర్ణించారు. తాము గిరిజన బిడ్డలు అనే చెప్పుకొనే.. పాలకులు ఆదివాసీ గిరిజనులను మోసం చేస్తారని అని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, మంత్రి సీతక్కలను ప్రశ్నించారు. అప్పుడు కాగజ్‌నగర్‌ను కవ్వాల్ టైగర్ జోన్‌గా ప్రకటించింది. ఇప్పుడు టైగర్ కనజ్రేషన్ రిజర్వు కోసం 49 జీవోను అమలు చేసింది కాంగ్రెస్సే అని చెప్పారు. గత బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో లక్షలకు పైగా పోడు పట్టాలు ఇచ్చామని..కానీ వారిని ఎప్పుడూ ఇలా వేధింపులకు గురి చేయలేదన్నారు. కాంగ్రెస్ నాయకులు మోసపూరిత మాటలు నమ్మొద్దని.. ఐక్యంగా ఉండి 49 జీవో రద్దు కోసం ఉద్యమిద్దామని పిలుపునిచ్చారు.



# తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పోస్టర్ ఆవిష్కరణ

**దండేపల్లి, జూలై 22 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పోస్టర్లను మండల విద్యాధికారి చిన్నయ్య, సెక్టోరియల్ అధికారి సత్యనారాయణమూర్తి ఉపాధ్యాయులతో కలిసి పోస్టులను ఆవిష్కరించారు. పాఠశాల మానివేసిన విద్యార్థులు, గృహిణులు, ఉద్యోగస్తులు, అంగన్వాడీలు, వ్యాపారస్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని పదవ తరగతి ఒకే సంవత్సరంలో ఇంటర్ విద్యను పూర్తి చేసుకోవచ్చుని, ఈ సర్టిఫికెట్ అన్ని రకాల ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హత ఉంటుందన్నారు. అడ్మిషన్ పొందడానికి ఈనెల 31 వరకు అవకాశం ఉందని వివరాలకు ఓపెన్ స్కూల్ కో-ఆర్డినేటర్ రాజేశ్వర్‌ను 8309769067 సంప్రదించాలని సూచించారు. ఎంఐఎస్ నాగేష్, సిసిఓ మల్లేష్, సిఆర్పిలు పాల్గొన్నారు.







# ఆగస్టు 15 నాటికీ భూసమస్యలు పరిష్కరించాలి

- **ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బంది రాకుండా చూడాలి**
- **కలెక్టర్లతో వీడియోన్ఫరెన్సులో గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**నిర్మల్, జూలై 22 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయడం ద్వారా రాష్ట్ర ప్రజల భూసమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లదేనని రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, రైతులకు ఇబ్బందులు కలిగిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవన్నారు. ఇప్పటికే మూడు దఫాలుగా నిర్వహించిన రెవెన్యూసదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారంపై అధికారులు దృష్టి పెట్టాలని తెలిపారు. రెవెన్యూ సదస్సులను వచ్చిన ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి, ఆగస్టు 15 నాటికి వీలైనన్ని సమస్యలు పరిష్కరించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పేదవాడికి ఎలాంటి ఇబ్బంది కలగకూడదని స్పష్టం చేశారు. ధరల నియంత్రణ కమిటీలు చురుగ్గా పనిచేసేలా చూడాలని, ఇసుక, స్టీల్, సిమెంట్ సరఫరాలో ఆటంకం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులెవరికి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అన్నారు. యూరియా ఇతర ఎరువుల కొరత రాకుండా చూడాలని తెలిపారు. లబ్ధిదారుల జాబితాతో సంబంధం లేకుండా నిరుపేదలైతే ఇల్లు కేటాయించాలని మంత్రి ఆదేశించారు. అనంతరం అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, వన మహోత్సవం కార్యక్రమాన్ని త్వరితగతిన ముగించాలని అన్నారు. నిర్దేశించిన మొక్కలను ఖచ్చితంగా నాటాలని అన్నారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మాహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణ విజయవంతంగా కొనసాగుతుందనానరు. 200 కోట్ల మంది మహి ళలు ప్రయాణించిన సందర్బంగా 97 డిపోలు, 321 బస్ స్టేషన్లలో వేడుకలు నిర్వహించేందుకు చర్యలు చేపట్టానున్నామన్నారు. ప్రభుత్వ హాస్టళ్లలో నాణ్యమైన ఆహార పంపిణీ, వారంలో ఒకరోజు అధికారులు బస చేయాలన్నారు.

అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సమీక్షిస్తూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి గ్రౌండింగ్ చేపట్టిన వారు, ఇంటి నిర్మాణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. భూ భారతి గ్రామ రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పరిష్కార ప్రక్రియలో వేగం పెంచాలన్నారు. ఆగస్టు 15 వ తేదీ లోపు భూ సమస్యలను అన్నింటిని భూ భారతి చట్టాన్ని అనుసరించి పరిష్కరించాలన్నారు. నోటీసులు జారీ చేసిన దరఖాస్తుదారుల భూ సమస్యలపై విచారణ జరపాలని పేర్కొన్నారు. ఈ నెల 25 వ తేదీ నుంచి ఆగస్టు 10 వరకు అన్ని గ్రామాలలో కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేస్తామని అన్నారు. దీనికి సంబంధించిన అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వనమహోత్సవం కార్యక్రమంలో మొక్కలు నాటే ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని అన్నారు. రైతులకు సరిపడినంత యూరియా, ఇతర ఎరువులు అందు బాటులో ఉండేలా చూడాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవోలు రత్న కళ్యాణి, కోమల్ రెడ్డి, జెడ్పి సీఈవో గోవింద్, డీఈఓ పి. రామారావు, డిపిఓ శ్రీనివాస్, డిఎంహె చ్ఓ రాజేందర్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖల అధికారులు రాజేశ్వర్ గౌడ్, అంబాజీ శ్రీనివాస్, మోహన్ సింగ్, ఎక్సైజ్ అధికారి రజాక్ పాల్గొన్నారు.




## 50 శాతం సీలింగ్ రిజర్వేషన్ ఎత్తివేయాలి

**మంచిర్యాల, జూలై 22 (ప్రభాత సమాచారం)**

బీసీ రిజర్వేషన్లకై రాజ్యాంగ సవరణ చేసి, బీసీలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థలలో, చట్టసభలలో 50 శాతం సీలింగ్ రిజర్వేషన్ ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో లక్ష సంతకాల సేకరణ కార్యక్రమాన్ని హాజీపూర్ మండలంలో మంగళవారం ప్రారంభించారు. హాజీపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర బీసీ రిజర్వేషన్ లకు రాజ్యాంగ సవరణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లపై రాజ్యాంగ సవరణ చేసి బీసీలకు పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. లేని పక్షంలో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, రాష్ట్ర బీసీ జేఏసీ నాయకులు గజెల్లి వెంకటయ్య, శాఖపురి భీమ్సేన్, షేక్ సల్మాన్, నితీష్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

# పార్డి (బీ) గ్రామంలో ముగిసిన సప్తమి వేడుకలు

## ప్రత్యేక పూజలు చేసిన ముధోల్ ఎమ్మెల్యే

**కుభీర్, జూలై 22 (ప్రభాత సమాచారం)**

కుభీర్ మండలం పార్డి (బీ) గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో వారం రోజులుగా కొనసాగుతున్న సప్తమి వేడుకలు మంగళవారం పల్లకి ఊరేగింపు, అన్నదానంతో ముగిశాయి. ఈ వేడుకలో ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ పాల్గొని శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఆధ్యాత్మిక వేడుకలను జరుపుకుంటూ ప్రతి ఇంటికి కనీసం ఒక్కరికైనా శివుని పేరు పెట్టుకోవడం ఆనవాయితీగా వస్తుందని పేర్కొన్నారు. ఆధ్యాత్మిక కేంద్రంగా పార్డి (బీ) నిలిచిపోతుందని అన్నారు. శివరాత్రి ఉత్సవాలు ఈ గ్రామంలో జరుపుకున్నంత భక్తిశ్రద్ధలతో ఎక్కడ కనిపించదని అన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు



వి.మోహన్, విఠల్, వడ్డం నాగేశ్వర్, రాందాస్, గ్రామస్తులు, భజన మండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులు దంత సంరక్షణపై శ్రద్ధ చూపాలి

**ఖానాపూర్, జూలై 22 (ప్రభాత సమాచారం)**



దంత సంరక్షణ, నోటి భద్రతపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ చూపాలని వాసవి క్లబ్ వైస్ గవర్నర్ జితేందర్ మహాజన్ అన్నారు. మంగళవారం నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం రంగపేట గ్రామంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ పరిసర ప్రాంత ప్రజలకు దంత, నోటి సంరక్షణ సూచనలను చేశారు. దాదాపు 120 మంది రోగులను స్క్రీనింగ్ చేసి, ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సాగి లక్ష్మణరావు, పంచాయతీ సెక్రెటరీ దేవేందర్ రెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కటకం శ్రీనివాస్, లింగారెడ్డి, మహాజన్ జలంధర్ గుప్తా, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## ఎన్‌డీఆర్ఎఫ్ సేవలపై ప్రజలకు అవగాహన

**సోన్, జూలై 22 (ప్రభాత సమాచారం)**

మంగళవారం సోన్ మండలం జాఫ్రాపూర్ గ్రామంలో ప్రజలకు ఎన్డీఆర్ఎఫ్ బృందం ఆధ్వర్యంలో విపత్తు నిర్వహణపై అవగాహన కల్పించారు. కమాండెంట్ అమర్ ప్రతాప్ సింగ్ నేతృత్వంలోని బృందం అకాల వర్షాలు సంభవించినపుడు, ఇతర ప్రమాదాలు, విపత్కర సమయాల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, తీసుకోవాల్సిన రక్షణ చర్యలు, ప్రాణ రక్షణ, తదితర అంశాలపై మాక్ డ్రిల్ రూపంలో అవగాహన కల్పించారు. అనంతరం శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టును సందర్శించారు. కార్యక్రమంలో సోన్ ఎంపిడివో, డిప్యూటీ తహసిల్దార్, ఆర్ఐ, గ్రామస్థులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## మహిళను ఫోన్ ద్వారా వేధించిన ముగ్గురిపై కేసు

**మావల, జూలై 22 (ప్రభాత సమాచారం)**

మహిళను ఫోన్ ద్వారా వేధించిన ముగ్గురిపై మావల పిఎస్ లో కేసు నమోదు చేసినట్లు షీటీం ఇన్‌చార్జ్ ఏఎస్ఐ సుశీల తెలిపారు. ఓ మహిళను వేధింపులకు గురి చేయాలని గుర్తు తెలియని వ్యక్తులు దురుద్దేశంతో ప్రభుత్వ స్థలాలలో ఆమె నంబర్ను రాశారు. ఆదిలాబాద్‌కు చెందిన అమర్, నిర్మల్‌కు చెందిన రాంప్రసాద్, నిజామాబాద్‌కు చెందిన గంగాధర్‌లు ఆ నంబర్‌కు ఫోన్ చేసి మహిళను వేధించారు. మహిళ నెంబర్‌ను షీటీం సహాయంతో తొలగించినట్లు తెలిపారు.

# డిపాజిట్లు చెల్లించని సహారా యాజమాన్యం

**మంచిర్యాల, జూలై 22 (ప్రభాత సమాచారం)**

సహారా ఇండియాలో డిపాజిట్లు చేసి ఏండ్లు గడుస్తున్న డబ్బులు చెల్లించడం లేదంటూ మంగళవారం బాధితులు మంచిర్యాలలోని సహారా ఇండియా కార్యాలయం ముందు ప్లకార్డ్స్‌తో డిపాజిట్ దారులు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ, సింగరేణి విశ్రాంత కార్మికులు, వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, సీనియర్ సిటిజన్స్, అసంఘటిత రంగంలో పనిచేసే కూలీలు తమ రక్తాన్ని చెమటగా మార్చి పైసా పైసా కూడబెట్టిన లక్షలాది రూపాయల డబ్బులను భవిష్యత్తులో తమ కూతుర్ల పెళ్లిలకు, కొడుకుల చదువులకు, చిన్న ఇల్లు కట్టుకోవడానికి ఆసరాగా ఉంటాయనే ఉద్దేశంతో సహారా ఇండియాలో డిపాజిట్ చేశామని, డిపాజిట్ చేసిన పాలసీలు మెచ్యూరిటీ పూర్తి అయ్యి ఏండ్లకేండ్లు గడుస్తున్న మా చెప్పులు అరిగేలా సహారా ఆఫీస్ ల చుట్టూ తిరిగినా డిపాజిట్ డబ్బులను చెల్లించడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. మా డిపాజిట్ లను వెంటనే చెల్లించాలని, లేకుంటే కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలు చేసుకునుడే శరణ్యమని బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సహారా బాధితుల సమస్యలపై స్థానిక ప్రజాప్రతినిధులు, అన్ని రాజకీయ పార్టీలు స్పందించి న్యాయం చేసే విధంగా కృషి చేయాలని కోరారు. సహారా కార్యాలయంలోని సిబ్బందికి సహారా ఇండియా పాలసీలు మెచ్యూరిటీ పూర్తయిన ఖాతాదారులకు వెంటనే డబ్బులు చెల్లించే విధంగా కృషి చేయాలని, లేనియెడల సహారా ఇండియా ఆఫీస్‌ల ముందు శాంతియుతంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నిరు. కార్యక్రమంలో సహారా బాధితుల సంఘం నాయకుడు, సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, సహారా బాధితులు దండు రాజమౌళి, జి ప్రభాకర్, ఎం కాంతయ్య, పి చంద్రకాంత్, ఎస్ భీమేష్, బాలు తదితరులు పాల్గొన్నారు.








# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ
# పనులు త్వరగా పూర్తి చేయాలి

- విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలి
- కోర్టు తీర్పుతో సంబంధం లేకుండా సాదాబైనమాలను పరిశీలించి పరిష్కారానికి సిద్ధం చేయాలి
- వీసీలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**మంచిర్యాల, జూలై 22 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయం నుండి రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, కొండా సురేఖ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు, సి.సి.ఎల్.ఎ. అధికారి లోకేష్ కుమార్‌లతో కలిసి వసతి గృహాలు, గురుకులాల తనిఖీలు, విద్యార్థుల ఆరోగ్యం, మెనూ అమలు, పారిశుధ్యం, వసతి గృహాల తనిఖీలు, జిల్లా, మండల స్థాయి గురుకుల పాఠశాల స్థాయి కమిటీలు సందర్శించడం, భూ భారతి చట్టంలో భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తుల పరిష్కారం, సాదాబైనమాల దరఖాస్తుల పరిశీలన - కోర్టు తీర్పు ఆధారంగా దరఖాస్తుల పరిష్కారం, అర్హులైన వారు ప్రభుత్వ భూములలో వ్యవసాయం చేసుకుంటున్న వారి వివరాలు సేకరణ, విరాసత్, పేర్లు మార్పులు, మిస్సింగ్ సర్వే నెంబర్లు, భూ విస్తీర్ణంలో తేడాలపై వచ్చిన దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇండ్ల పనుల వేగవంతం, అవసరమైన ఇసుకను లబ్ధిదారులకు సరఫరాపై చర్యలు, రెండు పడక గదుల ఇండ్ల పనులలో పెండింగ్ పనులను పూర్తి చేయడం - అర్హులైన వారిని ఎంపిక చేయడం, వనమహోత్సవం - 2025 కార్యక్రమంలో భాగంగా నిర్దేశిత లక్ష్యాల సాధన, ఇంటగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ లేబరేటరీల ఏర్పాటు, సి. ఎం. ఆర్. డెలివరీ వేగవంతం, రైస్ మిల్లుల తనిఖీలు, రేషన్ కార్డుల పంపిణీకి చర్యలు, దివ్యాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థుల సంక్షేమం దిశగా చర్యలు తీసుకోవాలని, నాణ్యమైన ఆహారాన్ని అందించాలని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థుల భవిష్యత్తు కార్యచరణపై వివరించాలని తెలిపారు. మండల స్థాయి కమిటీలు ఏర్పాటు చేసి విద్యాసంస్థలను పరిశీలించి పారిశుధ్యం, వంటశాలలు, పరిసరాలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చేపట్టిన భూభారతి చట్టం రెవెన్యూ సదస్సులలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆగస్టు 15వ తేదీ నాటికి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని, దరఖాస్తులను పారదర్శకంగా పరిశీలించి, అర్హులైన రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అసైన్డ్ ల్యాండ్, లబ్ధిదారుల వివరాలను ఈ నెల 30వ తేదీలోగా ప్రభుత్వానికి పంపించాలని తెలిపారు. దరఖాస్తుల తిరస్కరణకు కారణాలను లిఖితపూర్వకంగా దరఖాస్తుదారునికి తెలియజేయాలని, ఈ నెల 27వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పాలన అధికారులకు, జె.ఎన్.టి.యు. ఆధ్వర్యంలో లైసెన్స్ సర్వేయర్లకు పరీక్ష నిర్వహిస్తున్నామని, అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. నిరుపేదల సొంతింటి కలను ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా నెరవేర్చడం జరుగుతుందని, ఇందులో భాగంగా అర్హత గల లబ్ధిదారులకు ఇండ్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. నిర్మాణ సంబంధిత సామాగ్రి ధరలు, చెల్లింపులు, ఇసుక, సిమెంట్, స్టీల్ విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధరల నియంత్రణ కమిటీ చురుగ్గా పని చేయాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అటవీ అధికారి శివ ఆశిష్ సింగ్, జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్యలతో కలిసి జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యాశాఖ అధికారులు, సంబంధిత అధికారులు తమ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత తనిఖీలు చేపట్టి విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని తీసుకోవాలని తెలిపారు. మెనూ ప్రకారం అందించే విధంగా తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులు ఆహారం తయారీలో వినియోగించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు చేయాలని, ఇసుక కొరత లేకుండా అధికారుల చర్యలు తీసుకోవాలన్నారు. భూ భారతి చట్టంలో వివిధ రకాలైన సమస్యలపై వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని, వనమహోత్సవం కార్యక్రమంలో జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధిం చాలన్నారు. సిఎంఆర్. డెలివరీ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. 25 నుండి వచ్చేనెల 10వ తేదీ వరకు జిల్లాలో అధికార యంత్రాంగం రేషన్‌కార్డుల పంపిణీకి చర్యలు తీసుకోవాలన్నారు.



### ప్రభుత్వ పథకాలను విస్తృత
## ప్రచారం కల్పించాలి
### రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**నిర్మల్, జూలై 22 (ప్రభాత సమాచారం)**
మంగళవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనరు సీహెచ్. ప్రియాంక, ఇతర అధికారులతో కలిసి అన్ని జిల్లాల పౌర సంబంధాల అధికారులతో జూమ్ కాల్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పేదల ఉన్నతికి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలన్నీ విస్తృతంగా ప్రచారం కల్పించాలని ఆదేశించారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రభుత్వానికి ప్రజలకు మధ్య అనుసందాన కర్తలుగా వ్యవహరించాలని అన్నారు. ఈ జూమ్ మీటింగ్‌లో జిల్లా సమాచార, పౌర సంబంధాల అధికారి ఇ.విష్ణువర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## జన్నారంలో భారీ వర్షం

**జన్నారం, జూలై 22 (ప్రభాత సమాచారం)**
జన్నారంలో భారీ వర్షం నమోదు కావడంతో వ్యాపారులు, ప్రజలు ఇబ్బంది పడ్డారు. మంగళవారం సా. 6 గంటలకు మండల కేంద్రంతో పాటు ధర్మారం, కిష్టాపూర్, చింతగూడ, తపాలాపూర్, టిజీపల్లి, దేవునిగూడెం, మొర్రిగూడ, మురిమడుగు, కలమడుగు, తదితర గ్రామాలలో భారీ వర్షం కురిసింది. కొన్ని చోట్ల వర్షం, భారీ ఈదురు గాలులకు చెట్లు విరిగి పడ్డాయి. దీంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. జన్నారంలో వారసంత జరుగుతున్న క్రమంలో వర్షం నమోదు కావడంతో కూరగాయలు, పండ్లు విక్రయించే వ్యాపారులు ఇబ్బంది పడ్డారు. వర్షం కురవడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

# మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా చర్యలు





- లక్షెట్టిపేట ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్
- పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి
- వైద్యులు, సిబ్బంది విధుల అందుబాటులో ఉండాలి
- విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**లక్షెట్టిపేట, జూలై 22 (ప్రభాత సమాచారం)**
ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా ప్రభుత్వ ఆసుపత్రులు, సామాజిక, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో గల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి ఆస్పత్రిలోని వార్డులు, ల్యాబ్, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా ప్రభుత్వ ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాలలో పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించి, ప్రజలకు చికిత్స అందించడం జరుగుతుందని తెలిపారు. వార్డులు, పరిసరాలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, వర్షాకాలం అయినందున అవసరమైన మందుల నిల్వలను అందుబాటులో ఉంచాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, మహాత్మ జ్యోతిబా పూలే పాఠశాలలను సందర్శించి తరగతి గదులు, భోజనశాల, వంటశాల, పరిసరాలను పరిశీలించారు. ప్రభుత్వం విద్యార్థులకు పూర్తి సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచి నాణ్యమైన పోషకాహారంతో కూడిన మెనూ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. వర్షాకాలం అయినందున విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని, సకాలంలో వైద్య శిబిరాలు నిర్వహించి అవసరమైన పరీక్షలు చేసి వైద్య సేవలు అందించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులతో మాట్లాడుతూ వారికి అందుతున్న సౌకర్యాలు, ఆహారం నాణ్యత, పాఠ్యాంశాల బోధన అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# మానవ హక్కుల కమిషన్ సదస్సు విజయవంతం

**నిర్మల్, జూలై 22 (ప్రభాత సమాచారం)**
జాతీయ మానవ హక్కుల కమిషన్ సమావేశం నిర్మల్ పట్టణంలోని టిఎన్జిఓ భవనంలో మంగళవారం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి జాతీయ చైర్మన్ డాక్టర్ ఎంపీ రాజేష్ కన్నా మాట్లాడుతూ.. దేశ పౌరులకు ఉన్న హక్కుల గురించి తెలిపారు. మన హక్కుల కొరకు నిరంతరం రాజ్యాంగబద్ధంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రతి పౌరునికి సాధారణంగా కొన్ని సెక్షన్లు తెలిసి ఉండాలన్నారు. అనంతరం నయర్ కూరల్ తెలుగు మాస పత్రికను ప్రారంభించారు. అలాగే జాతీయ మానవ హక్కుల కమిషన్ లోగోను ప్రారంభించారు. ఇందులో జాతీయ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ సాహిల్ ఖాన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ నాగేశ్వరి, నూర్జహన్,




షాబోద్దీన్, సోఫి ఇమ్రాన్, సోఫి ఇల్యాస్, షరీఫ్ బిన్ హాది, ఇసాక్ అలీ, ఇర్ఫాన్, షాకీర్, ఇంతియాజ్ అలీ ఉన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**బెజ్జూర్, జూలై 22 (ప్రభాత సమాచారం)**
పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో మంగళవారం బెజ్జూర్ మండలంలోని కుకుడ గ్రామానికి చెందిన శ్రీ రామగిరి అరవింద్‌కు హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స కోసమై సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ. 2లక్షల చెక్కును ఎమ్మెల్యే హరీష్ బాబు చొరవ తీసుకుని మంజూరు చేయించారు. దానికి సంబంధించిన ఎల్ఓసి మంగళవారం బాధితలకు అందజేశారు.





## సీజనల్ వ్యాధులపై అవగాహన ర్యాలీ

**దిలావర్‌పూర్, జూలై 22 (ప్రభాత సమాచారం)**

కాలానుగుణ వ్యాధుల నియంత్రణ, పరిసరాల పరిశుభ్రత అంశాలపై మంగళవారం దిలావార్‌పూర్‌లో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలోలో భాగంగా వర్షాకాలం కాలానుగుణ వ్యాధులపై అప్రమత్తత, పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రత, తదితర అంశాలపై గ్రామస్థులకు అవగాహన కలిగేలా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డిపిఓ శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రజలంతా వ్యాధులు వ్యాపించకుండా తగు జాగ్రత్తల చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రతీ ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉంటూ, శుభ్రతను పాటించాలన్నారు. ర్యాలీలో ఎంపీడీవో అరుణరాణి, ఎంపీఓ, మహిళా సంఘాలు, ఆశాలు, ఎఎన్ఎంలు, అంగన్వాడి టీచర్లు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి జలాల అక్రమ తరలింపు ఆపివేయాలి

### ఖానాపూర్ బీఆర్ఎస్వీ అవగాహన సదస్సు



**ఖానాపూర్, జూలై 22 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ గోదావరి జలాల ఆంధ్రప్రదేశ్ అక్రమ తరలింపు నిలిపివేయాలని ఖానాపూర్ బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో మంగళవారం పలు జూనియర్ కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, తెలంగాణ రాష్ట్ర గోదావరి జలాలను ఏ విధంగా దోపిడీ చేస్తుందో వివరంగా విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుద్దాల మైపాల్, మనోజ్, చింటూ, కృష్ణంరాజు, సాయి కృష్ణ, సాయిరాజ్, రఘు, కళ్యాణ్, రాజు, చుక్కల నరేష్, తదితరులు ఉన్నారు.

## శ్రీకాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**ఆదిలాబాద్, జూలై 22 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని మావలలోని అయన నివాసంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా, ఉద్యోగ సంఘాల నేతలు కలిసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ శ్రేణుల నడుమ భారీ కేక్‌ను కట్ చేసి శ్రీకాంత్ రెడ్డికి జన్మ దిన శుభాకాంక్షలు తెలియజేశారు. జీవో49 రద్దుపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో హర్షం వ్యక్తం చేస్తూ.. సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రుల ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, ఆదిలాబాద్ పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జ్ ఆత్రం సుగుణ నాయకులు పాల్గొన్నారు.



# జీవో 49 తాత్కాలిక రద్దు కంటి తుడుపు చర్య

### సిర్పూరు ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు

**కాగజ్‌నగర్, జూలై 22 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర ప్రభుత్వం జీవో 49ని తాత్కాలికంగా రద్దు చేయటం కేవలం కంటి తుడుపు చర్య అని సిర్పూరు ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు అన్నారు. మంగళవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదివాసీ సంఘాలు, బీజేపీ, వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఏజేన్సీ ప్రాంతాల బంద్ సంపూర్ణ కావటంతోనే ప్రభుత్వం దిగి వచ్చిందని పేర్కొన్నారు. జీవో తాత్కాలిక రద్దు కేవలం ఉద్యమాన్ని శాంతింపజేసేట్టు చేసేందే అన్నారు. జీవో శాశ్వతంగా రద్దు అయ్యేంత వరకు పోరాటాలు విరమించేదిలేదని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం



ఆదేశిస్తేనే జీవో తెచ్చామని కాంగ్రెస్ నాయకులు బీరాలు పలికారని, ఇప్పుడు తాత్కాలిక నిలుపుదల ఆర్డర్స్ ఇవ్వటానికి కేంద్రాన్ని సంప్రదించారా..? అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వానికి ప్రమేయం లేని అంశంలో బీజేపీని టార్గెట్ చేయడం మానుకోవాలని హితవుపలికారు. ఈ నెలాఖరు వరకు జీవో రద్దుచేయని పక్షంలో ఆగస్టు మొదటి వారంలో నిరవధిక దీక్షకు కూర్చుంటానని హెచ్చరించారు. ఎన్నికల కోసం తాత్కాలికంగా నిలి పివేశారని, ఇది కంటితుడుపు చర్యగా అభివర్ణించారు. జీవో 49 రద్దు కాలేదని, స్థానిక ఎన్నికల కోసం కాంగ్రెస్ నాయకులు మాయమాటలు చెబుతున్నారన్నారు. మోస పూరిత మాటలు నమ్మొద్దని.. ఐక్యంగా ఉండి 49 జీవో రద్దు కోసం ఉద్యమిద్దామని పిలుపునిచ్చారు. సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు దోని శ్రీశైలం, జిల్లా కోశాధికారి అరుణ్ లోయా, మాజీ కౌన్సిలర్లు ఈర్ల విశ్వేశ్వర్ రావు, సిందం శ్రీనివాస్, బాల్క శ్యాం, మాజీ ఎంపీపీ మనోహర్‌గౌడ్, చిప్పకుర్తి శ్రీనివాస్, కొండ తిరుపతి, సాంబయ్య, గణపతి, లింగమూర్తి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**కాగజ్‌నగర్, జూలై 22 (ప్రభాత సమాచారం)**

కాగజ్‌నగర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ కింద రాష్ట్ర ప్రభుత్వం కల్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను ఆడపిల్లల పెళ్లి కోసం మంజూరు చేస్తుందని తెలిపారు. ఈ పథకంతో పాటు ముఖ్యమంత్రి సహాయ నిధి పథకాన్ని కూడా సద్వినియోగం చేసుకోవాలని సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు పిలుపునిచ్చారు. ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకున్న వారు బిల్లులతో సహా దరఖాస్తు చేసుకుంటే వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయాన్ని ఇప్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజేందర్, ఎమ్మార్వో మధుకర్, డిఈ రమాదేవి, టీపీఓ యశ్వంత్, సానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్, మాజీ కౌన్సిలర్లు ఈర్ల విశ్వేశ్వర్ రావు, సింధం శ్రీనివాస్, బాల్క శ్యామ్, సుమన్, వంశీ, రెహాన్, మాజిద్ పాల్గొన్నారు.

## వేధింపులకు గురైతే నిర్భయంగా ఫిర్యాదు చేయండి

**ఆసిఫాబాద్, జూలై 22 (ప్రభాత సమాచారం)**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఆదేశాల మేరకు, ఆసిఫాబాద్ భరోసా టీం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భరోసా ఇంచార్జ్ ఎస్.ఐ తిరుమల మాట్లాడుతూ విద్యార్థినులకు ఈవ్ టీజింగ్, సోషల్ మీడియా వేధింపులు, మహిళల అక్రమ రవాణా, బాల్యవివాహాలు, బాల కార్మికులు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, సైబర్ క్రైమ్స్, మాదకద్రవ్యాల వంటి విషయాలను వివరించారు. లీగల్ సపోర్ట్ పర్సన్ శైలజ మాట్లాడుతూ... ఎవరైనా మహిళలు, విద్యార్థులు, పిల్లలు వేధింపులకు గురి అయినట్లయితే, లేదా ఇతర ఎవరైనా వేధింపులకు గురి అయినట్లు తెలిస్తే, గమనిస్తే పోలీసులకు నేరుగా సంప్రదించాలని, ఆసిఫాబాద్ భరోసా నెంబర్ 8712670561, లేదా డయల్ 100 కు సమాచారం అందించాలని సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భరోసా టీం మరియు స్కిల్ ట్రైనింగ్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.






## నూతన పీఆర్సీ అమలుకు సీఎం చొరవ చూపాలి

**నిర్మల్, జూలై 22 (ప్రభాత సమాచారం)**

రాష్ట్రంలో నూతన పీఆర్సీ అమలుకు ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఎస్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు జుట్టు గజేందర్ అన్నారు. నిర్మల్ రూరల్ మండలంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.భూమన్న యాదవ్, జె. లక్ష్మన్ లతో కలిసి సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మంగళవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. పీఆర్సీ గడువు ముగిసి నేటికి రెండేళ్లయిందని, వెంటనే అమలు చేయాలని అన్నారు. ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతుల అంశం వివాదాస్పదంగా మారుతున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరహాలో ప్రత్యేక యాక్ట్ రూపొందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సమస్యలపై ఎప్పటికప్పుడు ఎస్టీయూ రాజీలేని పోరాటాలు చేస్తుందని అన్నారు. పెండింగ్ డిఏలు, ట్రెజరీ బిల్లులు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. మేనిఫెస్టో హామీ మేరకు సిపిఎస్ రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు భూక్యా రమేష్, మండల బాధ్యులు రవి, నాందేవ్ తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ అధికారులతో ఐటీడీఏ పీవో జూమ్ మీటింగ్

**ఉట్నూర్, జూలై 22 (ప్రభాత సమాచారం)**

గిరిజన ప్రాంత పరిధిలోని 32 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న మెడికల్ అధికారులతో మంగళవారం ఉట్నూర్ ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా జూమ్ మీటింగ్ నిర్వహించారు. వాగులు వంకలతో రోడ్లు కట్ ఆఫ్ అయ్యే గ్రామాల్లోని గర్భిణీలకు ముందస్తుగా గుర్తించి వారిని సురక్షితంగా ప్రసూతి కొరకు దగ్గరలోని బర్త్ వెయిటింగ్ రూమ్ లకు లేకపోతే పిహెచ్సి లకు తరలించాలన్నారు. మలేరియా, డెంగ్యూ రాకుండా రాపిడ్ ఫీవర్ సర్వే నిర్వహించాలన్నారు.



## కేటీఆర్‌ను కలిసిన ముధోల్ బీఆర్ఎస్ నాయకులు

**కుభీర్, జూలై 22 (ప్రభాత సమాచారం)**



ముధోల్ నియోజకవర్గంలోని కుభీర్, కుంటాల, బాసరకు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు నియోజకవర్గ బీఆర్ఎస్ సమన్వయ సమితి సభ్యుడు కిరణ్ కొమ్రేవార్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారితో హైదరాబాదులో కేటీఆర్ సమావేశమై నియోజకవర్గంలో పార్టీ స్థితిగతులు, స్థానిక ఎన్నికల్లో పార్టీల బలాబలాలు, ప్రజల్లో బీఆర్ఎస్ పై ఎలాంటి అభిప్రాయాలు వ్యక్తమవుతున్నా యో అడిగి తెలుసుకున్నారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. గ్రామస్థాయి కార్యకర్తలను ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకొని ముందుకు సాగాలని సూచించారని నాయకులు తెలిపారు. పార్టీలో చిత్తశుద్ధితో పనిచేసే వారికి స్థానిక సంస్థ ఎన్నికల్లో ప్రాధాన్యం కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. బీఆర్ఎస్ హయాంలో భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్‌గా కొనసాగిన పిప్పెర కృష్ణను కేటీఆర్ అభినందించి రాబోయే ఎన్నికల్లో చురుగ్గా పనిచేసి నియోజకవర్గంలో బీఆర్ఎస్ జండాను ఎగరవేయాలని పార్టీ నాయకత్వం ఎప్పుడు అండగా ఉంటుందని భరోసా కల్పించారు. కేటీఆర్‌ను కలిసిన వారిలో కుభీర్, బాసర, కుంటాల బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎన్నిలా అనిల్, కోర్వ శ్యామ్, పడకంటి దత్తు తదితరులు ఉన్నారు.



# ఆగస్టు 15లోపు భూ సమస్యలు పరిష్కరించాలి

## వీడియోకాన్ఫరెన్సులో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

**ఆసిఫాబాద్, జూలై 22 (ప్రభాత సమాచారం)**

భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చేపట్టిన భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆగస్టు 15 నాటికి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్‌లోని బీఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావుతో కలిసి వసతి గృహాలు, విద్యార్థుల ఆరోగ్యం, భూ భారతి చట్టంలో భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తుల పరిష్కారం, సాదాబైనామాల దరఖాస్తుల పరిశీలన, ఇందిరమ్మ ఇళ్ల పనుల వేగవంతం, వనమహోత్సవం తదితర అంశాలపై వీసీ ద్వారా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ భూ భారతి చట్టంలో భాగంగా నిర్వహించి సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పారదర్శకంగా పరిశీలించి అర్హులైన రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్, సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆర్డీవో లోకేశ్వర్‌రావులతో కలిసి హాజరయ్యారు. వీసీ అనంతరం అదనపు కలెక్టర్లు జిల్లా అధికారులతో మాట్లాడుతూ అధికారులు, ప్రత్యేకాధికారులు తమ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలను సందర్శించాలని సూచించారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారంలో నాణ్యత పాటించేలా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల పనులు వేగవంతంగా జరిగే చర్యలు తీసుకోవాలని, వన మహోత్సవంలో భాగంగా జిల్లాకు కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. ఈ నెల 25 నుంచి ఆగస్టు 10 వరకు రేషన్ కార్డుల పంపిణీకి చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో అటవీ డివిజన్ అధికారి దేవిదాస్, జిల్లా సంక్షేమాధికారి భాస్కర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి సీతారాం, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, మైనార్టీ సంక్షేమాధికారి నదీమ్, హౌజింగ్ పీడీ వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.



# యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

## జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్

**ఆసిఫాబాద్, జూలై 22 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ తెలిపారు. డ్రగ్స్ వ్యసనం యువత భవిష్యత్తును కూల్చేస్తోందని, దీన్ని అరికట్టేందుకు జిల్లా పోలీస్ శాఖ అన్ని స్థాయిలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యాచరణలో భాగంగా జిల్లాలోని పాఠశాలలు, కళాశాలలు, గ్రామాల్లో విస్తృతంగా మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టబడుతున్నమని అన్నారు. విద్యార్థులు, గ్రామస్తులు, యువతలో డ్రగ్స్‌పై స్పష్టమైన అవగాహన కల్పించి, వాటి దుష్పరిణామాలు గురించి వివరంగా తెలియజేస్తున్నారు. "గంజాయిని సమూలంగా నిర్మూలించడమే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం" అని ఎస్పీ గారు స్పష్టం చేశారు. మత్తుకు బానిసై తన జీవితాన్ని చిత్తు చేసుకోవద్దని యువతకు సూచించారు. మాదకద్రవ్యాల వల్ల ద్రవ్యం (డబ్బు) మాత్రమే కాకుండా, వ్యక్తిగత జీవితం, కుటుంబం, భవిష్యత్తు అన్నీ నాశనమవుతాయని అన్నారు. జిల్లా పోలీస్ శాఖ తరఫున మాదకద్రవ్యాల వినియోగం, సరఫరా, అక్రమ రవాణాపై కఠినంగా స్పందిస్తామని, ఎవరైనా మాదకద్రవ్యాల సమాచారాన్ని అందిస్తే గోప్యంగా ఉంచి తగిన చర్యలు తీసుకుంటామని, వివరాలు తెలిస్తే 8712670551 నెంబర్ కి లేదా డయల్ 100 లేదా 1908 కి కాల్ చేసి తెలపాలి అని పేర్కొన్నారు.

## ఎస్పీఎం యాజమాన్యం స్థానిక యువతకు

# ఉద్యోగాలు కల్పించకపోవడం అన్యాయం

## ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు

**కాగజ్‌నగర్, జూలై 22 (ప్రభాత సమాచారం)**

కాగజ్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న నిరుద్యోగ జేఏసీ నాయకులను అరెస్టు చేసి తరలించారనే సమాచారం మేరకు వారిని పరామర్శించిన ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేపర్ మిల్లు యాజమాన్యం స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వట్లేదని, శాంతియుతంగా నిరసన తెలుపుతుంటే నిరుద్యోగులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించడం అన్యాయమన్నారు. ఎస్పీయం యాజమాన్యం నిరంకుశ వైఖరిని విడనాడాలని, కార్మికుల హక్కులను కాపాడాలని, అలాగే స్కిల్డ్ జాబ్స్‌లో 80% స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని, అన్ స్కిల్డ్ జాబ్స్



70% ఉద్యోగాలు ఇవ్వాలనే నిబంధనను తుంగలో తొక్కి స్థానికేతరులకు ఉద్యోగాలకు కేటాయిస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఈర్ల విశ్వేశ్వర్ రావు, సింధం శ్రీనివాస్, బాల్క శ్యామ్, సుమన్, రెహాన్, వంశీ పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకుల ముందస్తు అరెస్ట్

**మందమర్రి, జూలై 22 (ప్రభాత సమాచారం)**



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పాటుపడిన మలిదశ ఉద్యమకారులకు చట్టబద్ధమైన హక్కులు కల్పించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో చలో గన్ పార్క్ కార్యక్రమం చేపట్టగా దీన్ని అడ్డుకునేందుకు పోలీసులు ముందస్తు అరెస్టులు చేపట్టారు. మంగళవారం ఉదయం హైదరాబాద్‌లోని గన్‌పార్క్‌కు వెళ్లకుండా పట్టణానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మంచిర్యాల జిల్లా కన్వీనర్ కొలుగూరి విజయ్ కుమా ర్‌ను ముందస్తుగా అరెస్ట్ చేసి పట్టణ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా విజ య్ కుమార్ మాట్లాడారు. తెలంగాణ ఉద్యమకారులకు స్వాతంత్ర సమరయోధులతో సమాన గౌరవం, హక్కులు కల్పించి, ప్రత్యేక పెన్షన్, 300 గజాల ఇంటి స్థలం ఇంటి నిర్మాణం కోసం దళిత బంధు తరహాలో 10 లక్షలు మం జూరు చేయాలని డిమాండ్ చేశారు. నామినేటెడ్ పదవులలో అవకాశం కల్పించి, ఉద్యోగ విద్యా రంగాలలో ఉద్యమకారుల పిల్లలకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించా లని, తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, ప్రత్యేక నిధి మంజూరు చేయడంతో పాటు ఉద్యమ కారులనే చైర్మన్ డైరెక్టర్లుగా నియమించాలని కోరారు. తెలంగాణ ఉద్యమ కారుల హక్కుల కోసం అప్పటి పిసిసి అధ్యక్షునీ హోదాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు అసెంబ్లీ ఎన్నికలలో పనిచేసి కాంగ్రెస్ ప్రభుత్వం గెలవడానికి కీలక పాత్ర పోషించామని ఆయన గుర్తు చేశారు. ఇచ్చిన హామీ మేరకు ప్రజా పాలనలో దరఖాస్తులు స్వీకరించిన అధికారులు ఉద్యమకారుల డిమాండ్లను పరిష్కరించాలన్నారు.



# నెన్నెల మండలంలో భారీ వర్షం

**నెన్నెల, జూలై 22 (ప్రభాత సమాచారం)**

నెన్నెల మండలం ఆవడంతో పాటు పలు గ్రామాల్లో మంగళవారం రాత్రి ఉరుములు మెరుపులతో వర్షం దంచికొట్టింది. ఉదయం నుంచి మండల గ్రామాల్లో మేఘాలు చల్లబడి మబ్బులు కమ్మాయి. వర్షం కురవడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. సాగుకు ఆధారమైన చెరువులు నిండాలని ఆకాంక్షిస్తున్నారు.

**కన్నెపల్లి మండలంలో...**

**కన్నెపల్లి :** కన్నెపల్లి మండలంలోని పరిసర ప్రాంతాల్లో మంగళవారం భారీ వర్షం కురుస్తుంది. దట్టమైన మేఘాలతో కమ్ముకొని ఉరుములు మెరుపులతో భారీ వర్షం కురుస్తుంది. చాలా రోజుల తర్వాత భారీ వర్షం కురవడంతో అన్నదాతలు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఈ వర్షాలతో నైనా చెరువులు నిండాలని రైతులు కోరుకుంటున్నారు. 30 నిమిషాల పాటు వర్షం కురిసింది.

## యువత చెడు అలవాట్లకు

# దూరంగా ఉండాలి



**జైనూర్, జూలై 22 (ప్రభాత సమాచారం)**

డ్రగ్స్ తీసుకుంటే ఆరోగ్యాలు, జీవితాలు నాశనమవుతాయని, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని జైనూర్ ఎస్సై సూచించారు. మాగళవారం సాయంత్రం జైనూర్ మండలంలోని జంగాం గ్రామ ఎంపీయుపీస్ పాఠశాలలో పోలీస్ మిత్ర కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు, యువకులకు మాదకద్రవ్యాలతో కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. యువకులు మంచి ప్రవర్తన కలిగి ఉండాలని, చెడు వ్యసనాలకు బానిసలుగా మారొద్దని సూచించారు. బాగా చదువుకొని ఉన్నతస్థాయి చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జాదవ్ ఉల్లాస్ మహిళా కానిస్టేబుల్ మమత జంగాం మాజీ కోప్షన్ సభ్యుడు సాయద్ సజ్జద్ అలీఉర్దూ పాఠశాల ఉపాధ్యాయుడు రాతోడ్ రేఖ శిక్ అల్తాఫ్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# పారదర్శకంగా కార్మికుల గృహాలు కేటాయింపు

**మందమర్రి, జూలై 22 (ప్రభాత సమాచారం)**

సింగరేణి ఉద్యోగుల గృహ కల్పన కోసం సింగరేణి యాజమాన్యం నిర్వహించిన గృహాల కేటాయింపు కౌన్సిలింగ్ పారదర్శకంగా నిర్వహించారు. పట్టణంలోని సీఈఆర్ క్లబ్లో మంగళవారం నిర్వహించిన కౌన్సిలింగ్ కు 100 గృహాలు ప్రకటించగా, 275 మంది కార్మికులు దరఖాస్తులు చేసుకున్నారని, సీనియారిటి ప్రాతిపదికన గృహాలు కేటాయించినట్లు ఏరియా ఎస్ఓటు జీఎం విజయ్ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యామ్ సుందర్, ఎస్ఇ, ఐఇడి కిరణ్, సివిల్ ఎస్ఇ శ్రీధర్, సీనియర్ పిఓ కార్తీక్, రాజలింగులు (ఒ.ఎస్) పాల్గొన్నారు.



నిర్మల్ జిల్లా బాసర కేంద్రంగా గ్రామీణ ప్రాంతాల్లో కల్తీ కల్లు విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. పొద్దంతా పని చేసి అలసిన కష్టజీవులు తమ అలసటను అధిగమించేందుకు కల్లు తాగుతుంటారు. దీనిని అదనుగా భావిస్తున్న పలువురు కల్లు వ్యాపారులు మత్తు పదార్థాలతో కృత్రిమ కల్లును తయారు చేస్తూ ప్రజలకు అంటగడుతున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో కల్తీ కల్లుకు యువకులు, కూలీలుబానిసలవుతున్నారు. తెలిసీ తెలియని వయసులో కల్లు తాగడం అలవాటుకు చేసుకొని మత్తుకు బానిసలవుతున్నారు. గతంలో గ్రామాల్లో స్వచ్ఛమైన కల్లు లభించేది. ఇప్పుడు అంతటా కల్తీ కల్లే రాజ్యమేలుతోంది. దీనికి అలవాటు పడిన వారు మానసికంగా, శారీరకంగా కుంగిపోతున్నారు. చిన్న వయసులోనే మోకాళ్లు, కీళ్ల నొప్పులు, బుద్ధి మందగించడం, బీపీ, షుగర్ లాంటి వ్యాధుల బారిన పడుతున్నారు. కొన్ని సందర్భాల్లో మత్తులో ఏం చేస్తున్నారో తెలియక పిచ్చిగా ప్రవర్తిస్తున్నారు. ఈ కల్తీ కల్లు దొరకని సమయంలో మానసికంగా కుంగిపోతూ ఎందరో ఆసుపత్రుల పాలైన ఘటనలూ అనేకం ఉన్నాయి. కల్తీ కల్లు విక్రయాలు జోరుగా సాగుతున్నా ఎక్సైజ్ శాఖ 'మాములు'గానే తీసుకుంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.. ఇప్పటికైనా ఎక్సైజ్ ఉన్నతాధికారులు సిబ్బందిని అప్రమత్తం చేసి కల్తీ కల్లు దుకాణాలపై ఎప్పటికప్పుడు దాడులు చేసేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# నిఘా

# కల్లు కాదు.. కాలకూటం



■ పేద కుటుంబాల్లో కల్లోలం ■ కోరలు చాస్తున్న కల్తీ కల్లు ■ బాసర కేంద్రంగా జోరుగా దందా
■ గ్రామాల్లో ఏరులై పారుతున్న కల్తీ కల్లు ■ రసాయన పౌడర్‌తో నీటిలో కలిపి వందల లీటర్ల కల్తీకల్లు తయారు
■ గ్రామాల్లో విచ్చలవిడిగా విక్రయాలు ■ మామూళ్ల మత్తులో అధికారులు ■ రోగాల బారిన కల్లు ప్రియులు
■ కోట్లకు పడగలెత్తిన విక్రయదారులు ■ కల్తీ కల్లుకు చిత్తవుతున్న యువకులు, గ్రామీణ ప్రజలు
■ దుకాణాలు, డిపోలపై ఎక్సైజ్ శాఖ నిఘా కరువు

(ప్రభాత సమాచారం, నిఘా విభాగం)

నిర్మల్ జిల్లాలోని బాసర మండలంతో పాటు పరిసర గ్రామాల్లో ఈత, తాటి చెట్లు పెద్ద మొత్తంలో లేవు. ఉన్న వాటి నుంచే కల్లును తీసి గీత కార్మికులు కల్లులో నీళ్లు కలుపుతూ విక్రయిస్తున్నారు. కానీ కొందరు వ్యాపారులు ధనార్జనే ధ్యేయంగా చెట్ల నుంచి తీసిన కొద్దిపాటి కల్లును మత్తు పదార్థాలతో కల్తీ చేస్తూ విక్రయిస్తున్నారు. బాసర కేంద్రంగా పెద్ద మొత్తంలో తయారు చేసి పరిసర గ్రామాలైన బిద్రెల్లి, టాక్లి, కిరుగుల్(బి) తదితర గ్రామాల్లో కల్లు దుకాణాల్లో కల్తీ కల్లు వ్యాపారం కొంతకాలం పాటు తగ్గుముఖం పట్టినప్పటికీ ప్రస్తుతం అన్ని ప్రాంతాల్లోనూ జోరుగానే సాగుతోంది. గతంలో కల్తీ కల్లులో ప్రధానంగా వాడే మత్తు పదార్థాల సరఫరాపై నిఘా పెట్టి దాడులు నిర్వహించారు. అప్పట్లో కల్తీ కల్లులో కలిపే మత్తు మందులను సరఫరా చేసే వారిని ఎక్సైజ్ పోలీసులు పట్టుకొని పెద్దమొత్తంలోనే ముడి సరుకులను స్వాధీనం చేసుకున్న ఘటనలు ఉన్నాయి. ఈ క్రమంలో కొద్దిరోజుల పాటు కల్తీ కల్లు వ్యాపారం తగ్గింది. ఇటీవల ఈ వ్యాపారం మరింత పెరిగింది. కల్లుతాగే వారి సంఖ్య ఎక్కువగా ఉండటంతో డిమాండ్‌కు తగ్గ ఉత్పత్తి లేదు. తక్కువ ఉత్పత్తి.. ఎక్కువ డిమాండ్ ఉండటంతో నిషేధిత కల్తీ కల్లుకు తయారీకి మొగ్గు చూపుతున్నారు.

## గ్రామాల్లో విచ్చలవిడిగా...





గ్రామాల్లో కల్తీ కల్లు ఏరులై పారుతున్నా ఎక్సైజ్ శాఖ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. మండలంలోని బిద్రెల్లి, టాక్లి, కిరుగుల్ (బి) తదితర గ్రామాల్లో కల్తీ కల్లు విక్రయాలు విచ్చలవిడిగా సాగుతున్నాయి.. ఈ గ్రామాలకు కల్లు బాసర నుంచి సరఫరా అవుతోంది. అంతా తెలిసినా సంబంధిత అధికారులు తూతూమంత్రంగా తనిఖీలు చేసి కల్లు రాయుళ్లను అరికడ్డంలో విఫలమవుతున్నారన్న ఆరోపణలు విపిస్తున్నాయి. బాసర మండలంలోని కల్లు దుకాణదారులతో సంబంధిత అధికారులకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయనే ఆరోపణలు ఉన్నాయి.. వీరి అండ దండలతో రోజురోజుకు కల్లు దుకాణాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయని గ్రామస్తులు ఆవేదన చెందుతుండన్నారు. కల్తీ కల్లు తయారీ కేంద్రాలను గుర్తించడంలో.. దుకాణాలపై చర్యలు తీసుకోవాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు విఫలమవుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

## మత్తు పదార్థాల వినియోగం..

జనాన్ని మత్తులో చిత్తు చేసేందుకు కల్లులో అల్ప్రాజోలం, డైజోఫామ్, క్లోరో హైడ్రేడ్ లాంటి ప్రమాదకరమైన మత్తు పదార్థాలను ఉపయోగిస్తూ వ్యాపారులు కల్తీ కల్లును తయారు చేస్తున్నారు. గతంలో కల్తీ కల్లు తయారీలో వ్యాపారులు డైజోఫామ్ క్లోరోహైడ్రేడ్ లాంటి మత్తు పదార్థాలను ఉపయోగించేవారు. వీటి లభ్యత తగ్గడం.. ధర ఎక్కువగా ఉండడంతో ఇటీవలి కాలంలో అల్ప్రాజోలం అనే మత్తు మందును ఎక్కువగా ఉపయోగించి కల్లును తయారు చేస్తున్నారు. ఈత చెట్ల నుంచి తీసిన కొద్దిపాటి కల్లులో నీల్లు పోసి మత్తుమందు కలిపిన అనంతరం తియ్యగా ఉండేందుకు చెక్రీన్ పౌడర్, పులుపు కోసం ఈస్ట్ పౌడర్, నురుగు కోసం కొంత కెమికల్ రసం పోస్తున్నారు. మరిన్ని హానికరమైన పదార్థాలను కూడా ఉపయోగిస్తున్నట్లు తెలుస్తోంది. బాసర మండలంలోని చాలా గ్రామాల్లో కల్తీ కల్లే విక్రయిస్తున్నారు. గతంలో దాడుల్లో కల్తీ కల్లు ఆనవాళ్లు గుర్తించిన ఎక్సైజ్ అధికారులు.. ఇప్పుడు తనిఖీలకు మంగళంపలికారు. నిబంధనల ప్రకారం చెట్లు ఉన్నచోటనే కల్లు విక్రయాలు జరపాలని ఆదేశాలున్నప్పటికీ వీటి పట్టించుకోవడం లేదు. దీంతో కల్తీ కల్తు వ్యాపారం 'మూడుపువ్వులు.. ఆరుకా యలు' అన్న చందంగా యథేచ్ఛగా కొనసాగుతోంది.



## కల్లు కల్లు దుకాణాలపై నిఘా కరువు..



బాసర మండల కేంద్రంగా కల్తీ కల్లు తయారు చేసి సమీప గ్రామాలకు సరఫరా చేసే దుకాణాలపై ఎక్సైజ్‌శాఖ నిఘా కరువవుతోంది. ఆయా ప్రాంతాల్లో ఉన్న ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయాల అధికారులు కల్లు దుకాణాలలో కల్తీ కల్లు విక్రయాలు జోరుగా సాగుతున్నా 'మాములు' గానే తీసుకుంటున్నట్లు ఆరోపణలు వినిపిసున్నాయి.. కల్తీ కల్లుకు అలవాటు పడినవారు అనారోగ్యం పాలవుతున్న పట్టించుకోవాల్సిన ఎక్సైజ్ అధికారులు చూసీచూడనట్టు వదిలేస్తున్నారన్న ఆరోపణలున్నా యి. అడపాదడపా దాడులు చేసే కంటే పెద్దఎత్తున కల్తీ కల్లు తయారు చేసే కేంద్రాలపై దాడులు చేస్తూ.. నిత్యం నిఘా పెడితే కల్తీ కల్లును అరికట్టవచ్చు. జిల్లా యంత్రాంగం రంగంలోకిదిగి బాసర మండలంతో పాటు సమీప గ్రామాల్లో దాడులు చేస్తే అనధికారికంగా నడుపుతున్న వాటిపై ఉక్కుపాదం మోపేందుకు ఆస్కారం ఉంటుంది. ఇప్పటికైనా ఎక్సైజ్ ఉన్నతాధికారులు జిల్లా అధికారులను, సిబ్బందిని అలర్ట్ చేసి కల్లు దుకాణాలపై ఎప్పటికప్పుడు దాడులు చేసేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## కల్తీ చేస్తున్నారిలా...!

బాసర మండలం కేంద్రంగా కల్తీ కల్లు తయారీకి కొందరు ఉదయం లేవగానే వ్యాపారానికి తెర లేపుతున్నారు. ప్రతీ రోజు ఓ వాటర్ ప్లాంటికి మూడు వేల లీటర్ల క్యాన్‌తో టాటా ఏసీ వాహనం వస్తుంది.. క్యాన్‌లో రెండు వేల లీటర్ల నీళ్లు నింపి.. నిర్మానుష్య ప్రదేశానికి వాహనాన్ని తీసుకెళ్తారు. తదుపరి ఒక తెల్ల స్కూటీ పైన కల్తీ వ్యాపారస్తులు అక్కడికి చేరుకుంటారు.. బ్యాగులు తీసుకొచ్చి షుగర్ (తెల్ల చక్కెర) రసాయనాలను నీటి క్యాన్‌లో పోసి ఒక పెద్దపెద్ద కర్రతో కలిపి దాన్ని మిక్స్ చేసి తెల్లగా మారగానే.. రసాయనాలతో తయారైన కల్తీ కల్లును గ్రామాల్లోకి తీసుకెళ్లి విక్రయిస్తున్నారు.



## పురుగుల మందు తాగి యువతి ఆత్మహత్య

**ఆదిలాబాద్ :** జైనథ్ మండలంలోని లేక రవాడ గ్రామానికి చెందిన వైద్య సాక్షి(20) పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ గౌతం నాయక్ తెలిపారు. పోలీ సుల వివరాల ప్రకారం,.. సాక్షి ఆదిలాబాద్‌లోని కృష్ణవేణి కళాశాలలో డిగ్రీ చదు వుతోంది. ఇటీవల బ్యాంక్ కోచింగ్ కోసం నంద్యాలకు వెళ్లింది. నాలుగు రోజుల క్రితం ఇంటికి వచ్చింది. ఈ క్రమంలో ఒంటరిగా ఉండే సరికి తండ్రి గణేశ్ కూతురును అడగగా నాన్న సారీ రెండు సబ్జెక్టులు ఫెయిల్ అయ్యానని చెప్పింది. సోమవారం సాయంత్రం 4 గంటల ప్రాంతాల్లో ఇంట్లో ఎవరు లేని సమయంలో గడ్డి మందు తాగడంతో గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం రిమ్స్‌కు తరలించారు. మంగళవారం చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు.

## ఆరోగ్య సమస్యలతో ఆత్మహత్యాయత్నం

**ముథోల్ :** నిజామాబాద్ జిల్లా సిర్పూర్ మండలానికి చెందిన గంగామణి ఆరోగ్య సమస్యలతో బాధపడు తూ గోదావరిలో ఆత్మహత్య చేసుకోవడానికిరాగా గమనించి కానిస్టేబుల్ మోహసింగ్, హెూంగార్డు గణేశ్ గంగామణిని కాపాడి కౌన్సెలింగ్ ఇచ్చి ఇంటికి పంపించారు.

## పెళ్లి పేరిట మోసం చేసిన ఐదుగురిపై చీటింగ్ కేసు

**ఇంద్రవెల్లి :** మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని దారి జిల్లా, పితంపూర్ తాలూకా, రాత్పాయి గ్రామానికి చెందిన జేరాతి రామయల్ భార్య నాలుగు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతి చెందింది. మహారాష్ట్రలోని వణి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఫొటోను వాట్సాప్‌లో పంపించారు. లక్ష రూపాయలు ఇస్తేనే పెళ్లి చేసిస్తామని చెప్పడంతో ఇచ్చాడు. ఆలక్ష రూపాయలను వెంకటి, రాజు, వణికి చెందిన ఓ వ్యక్తి, భానుబి, సాబెరాబీలు పంచుకున్నారు. పెళ్లి పేరిట మోసం చేసిన ఐదుగురిపై చీటింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.



# ఆగస్టు 15లోపు భూ సమస్యలు పరిష్కరించాలి

- విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలి
- కోర్టు తీర్పుతో సంబంధం లేకుండా సాదాబైనమాలను పరిశీలించి పరిష్కారానికి సిద్ధం చేయాలి
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బంది రాకుండా చూడాలి
- వీసీలో గృహ నిర్మాణ, మంత్రి పొంగులేటి..

**ఆదిలాబాద్, జూలై 22 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయం నుండి రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, కొండా సురేఖ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు, సి.సి.ఎల్.ఎ. అధికారి లోకేష్ కుమార్‌లతో కలిసి వసతి గృహాలు, గురుకులాల తనిఖీలు, విద్యార్థుల ఆరోగ్యం, మెనూ అమలు, పారిశుధ్యం, వసతి గృహాల తనిఖీలు, జిల్లా, మండల స్థాయి గురుకుల పాఠశాల స్థాయి కమిటీలు సందర్శించడం, భూ భారతి చట్టంలో భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తుల పరిష్కారం, సాదాబైనమాల దరఖాస్తుల పరిశీలన – కోర్టు తీర్పు ఆధారంగా దరఖాస్తుల పరిష్కారం, అర్హులైన వారు ప్రభుత్వ భూములలో వ్యవసాయం చేసుకుంటున్న వారి వివరాలు సేకరణ, విరాసత్, పేర్లు మార్పులు, మిస్సింగ్ సర్వే నెంబర్లు, భూ విస్తీర్ణంలో తేడాలపై వచ్చిన దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇండ్ల పనుల వేగవంతం, అవసరమైన ఇసుకను లబ్ధిదారులకు సరఫరాపై చర్యలు, రెండు పడక గదుల ఇండ్ల పనులలో పెండింగ్ పనులను పూర్తి చేయడం – అర్హులైన వారిని ఎంపిక చేయడం, వనమహోత్సవం – 2025 కార్యక్రమంలో భాగంగా నిర్దేశిత లక్ష్యాల సాధన, ఇంటగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ లేబరేటరీల ఏర్పాటు, సి. ఎం. ఆర్. డెలివరీ వేగవంతం, రైస్ మిల్లుల తనిఖీలు, రేషన్ కార్డుల పంపిణీకి చర్యలు, దివ్యాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థుల సంక్షేమం దిశగా చర్యలు తీసుకోవాలని, నాణ్యమైన ఆహారాన్ని అందించాలని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థుల భవిష్యత్తు కార్యచరణపై వివరించాలని తెలిపారు. మండల స్థాయి కమిటీలు ఏర్పాటు చేసి విద్యాసంస్థలను పరిశీలించి పారిశుధ్యం, వంటశాలలు, పరిసరాలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ విద్యాశాఖ అధికారులు, సంబంధిత అధికారులు తమ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత తనిఖీలు చేపట్టి విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని తీసుకోవాలని తెలిపారు. మెనూ ప్రకారం అందించాలన్నారు. ఆగస్టు 15వ తేదీ నాటికి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ట్రైనీ కలెక్టర్ సలోని, సబ్ కలెక్టర్ యువరాజ్, ప్రశాంత్ బాజీరావ్ పాటిల్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## రుణమాఫీపై మాట తప్పిన ప్రభుత్వం

### బీజేపీ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్

**నిర్మల్, జూలై 22 (ప్రభాత సమాచారం)**

రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఇందిరమ్మ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ విషయంలో మోసం చేసిందని బిజెపి జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ అన్నారు. మంగళవారం రుణమాఫీ పథకాన్ని సంపూర్ణంగా అమలు చేయాలని కోరుతూ మంగళవారం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు జిల్లాలో 2 లక్షల పైగా బ్యాంకు రుణాలు తీసుకున్న రైతులకు సంపూర్ణ రుణమాఫీ కాలేదని కేవలం 50 శాతం మంది రైతులకు రుణమాఫీ వర్తించిందని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆమె మేరకు షరతులు లేకుండా ప్రతి ఒక్కరికి రెండు లక్షల రుణమాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు జిల్లాలో 2 లక్షల పైగా బ్యాంకు రుణాలు తీసుకున్న రైతులకు సంపూర్ణ రుణమాఫీ కాలేదని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి రుణమాఫీ చేయకపోతే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీకి రైతులు బుద్ధి చెప్తారని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# గొల్లఘాట్ వాసుల బురద కష్టాలు

**తాంసి, జూలై 22 (ప్రభాత సమాచారం)**



వర్షాలు గొల్లఘాట్ గ్రామస్థులకు కష్టాల్ని తెచ్చిపెట్టాయి. మండలంలోని ఈ గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి కొద్ది పాటి వర్షం పడగానే పూర్తిగా బురద మయమై రాకపోకలకు ఆటంకాలుగా మారాయి. ఈ గ్రామానికి రోడ్డు లేక ఆర్టీసీ బస్సును ఎరగవు. ఇప్పటివరకు ఆటోలు, ద్విచక్ర వాహనాలే ప్రధాన రవాణా మార్గం. కానీ వర్షాల నేపథ్యంలో ఆ ఆటోలు కూడా రావడం లేదని వాపోతున్నారు. ద్విచక్రవాహనదారులు పడుతూ.. లేస్తూ, దారికి తగిలే రాళ్లు, రప్పల వల్ల గాయాల పాలు అవుతున్నారు . ముఖ్యంగా వృద్ధులు, విద్యార్థులు, గర్భిణులు మరింత కష్టాల పాలవుతున్నారు. సంబంధిత అధికారులకు రోడ్డు సమస్యను విన్నవించినా, వినతులు అందచేసినా పరిష్కారానికి మాత్రం చొరవచూపడం లేదు. వర్షాకాలం రాగానే ప్రతి సంవత్సరం ఇలాగే కష్టాల్ని ఎదుర్కోవాల్సి వస్తుందంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాధారణ రోజుల్లోనూ ఈ దారి ఇబ్బందిగానే ఉంటుంది. వర్షం కురిస్తే మాత్రం బురదలో కాళ్లు కదలడం కష్టమవుతుంది. పెద్ద పెద్ద వాహనాలు రాకపోవడంతో బయటకు వెళ్లే అవకాశం లేక ఇళ్లకే పరిమితం కావాల్సి వస్తుందని గ్రామస్థులు వాపో తున్నారు. స్వాతంత్రం వచ్చి 70 ఏళ్లు దాటిన కనీసం గ్రామా నికి బీటీ రోడ్డు లేదని వాపోతున్నారు. వెంటనే గ్రామానికి బీటీ రోడ్డు సౌకర్యం కల్పించి గ్రామస్థుల చిరకాల వాంఛ తీర్చాలని కోరుతున్నారు.

# యూరియా కొరత లేకుండా చూడాలి



**నిర్మల్, జూలై 22 (ప్రభాత సమాచారం)**

వానాకాలం సీజన్‌లో రైతులు సాగు చేసిన పంటలకు ఎరువుల కొరత లేకుండా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఏఐకేఎంఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నంది రామయ్య డిమాండ్ చేశారు. మంగళవారం ఎరువుల కోరుతా నివసిస్తూ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి డిమాండ్లతో కూడిన ప్రతిపత్రాన్ని అందించారు. జిల్లాలో యూరియా డిఎపి ఎరువులు రైతులకు సకాలంలో అందించకపోవ డంతో పంటలు కోల్పోయే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోరుమియా శంకర్ రాజు తిరుపతి పాల్గొన్నారు.




## నకిలీ బంగారంతో దంపతుల మోసం

### ఇద్దరు నిందితులు అరెస్ట్

### ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**నిర్మల్, జూలై 22 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ ప్రాంతంలో అమాయక ప్రజలను మోసం చేసి నకిలీ దొంగ బంగారాన్ని విక్రయిస్తున్న ఇద్దరు దంపతులను మంగళవారం రాత్రి అరెస్టు చేసినట్లు ఏ ఎస్ పి రాకేష్ మీనా తెలిపారు. నెల్లూరు జిల్లా, సంగం మండలం, రాళ్లచెలిక గ్రామానికి చెందిన కర్రెద్దుల మల్యాద్రి మరియు అతని భార్య కర్రెద్దుల సుభాషిని ఇద్దరూ కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తుండే వారన్నారు. తమ ఆదాయం సరిపోవడం లేదని భావించిన వారు, తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించి జల్సాలు చేసేందుకు కుట్రకు పాల్పడ్డారు. ఈ నేపథ్యంలో నకిలీ బంగారాన్ని గుండ్ల రూపంలో తయారు చేయించి, నిజమైన బంగారం అని నమ్మబలికి సోన్ మండలం గాంధీనగర్ గ్రామానికి చెందిన పలువురి దగ్గర భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేసినట్టు తెలిపారు గ్రామస్తులకు అనుమానం రావడంతో వారికోసం వెతకగా అనంతరం వారు పరారయ్యారు. సమాచారం తెలిసిన వెంటనే జిల్లా ఎస్పీ డా. జి.జానకి షర్మిల ఆదేశానుసారం సోన్ సిఐ జి.గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో, సోన్ ఎస్ఐ కె. గోపీ, లక్ష్మణాచందా ఎస్ఐ శ్రీనివాస్, విజయ్ కుమార్‌లు, ఒక బృందంగా ఏర్పడి నిందితులను చాకచక్యంగా పట్టుకొని అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించారు. వీరితో పాటు రాజు, భీమన్న, కీర్తన, సంధ్య, లతీఫ్ తదితరులు సాంకేతిక సిబ్బంది సహకారంతో ఇద్దరిని గుర్తించడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన మాట్లాడుతూ ఎవరైన తక్కువ ధరకు బంగారం ఇస్తామంటే నమ్మి మోసపోవద్దు అని,ప్రజలు ఇలాంటి విషయాల్లో చాలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వారి వద్ద నుంచి 20వేల నగదు ఒక టీవీ ఇతర సామగ్రిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఏఎస్పీ వివరించారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**మందమర్రి, జూలై 22 (ప్రభాత సమాచారం)**

గ్రామస్తులు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామ కార్యదర్శి ఎస్ హరీష్ కోరారు. గ్రామంలో మంగళవారం డ్రై డే కార్యక్రమం చేపట్టారు. వర్షాకాలంలో వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున వ్యాధుల బారి నుండి ప్రజలను కాపాడేందుక డ్రై డే కార్యక్రమం చేపడుతున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ పరిధిలోని పలు వార్డుల్లో పర్యటించి ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండటం మూలంగా కలిగే అనర్థాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. నీరు నిల్వ ఉండడం మూలంగా దోమలు వ్యాప్తి చెంది విష జ్వరాలు ప్రబలే ప్రమాదం ఉందని దీనిని దృష్టిలో పెట్టుకొని గ్రామస్తులు తమ ఇంటి పరిసరాలలో, మురుగు కాలువల్లో నీరు నిలువ లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు ఈద లింగయ్య, ఐకెపి వివోఏ ఏ తిరుమల, గ్రామస్థులు మేకల లక్ష్మి ముడివెల్లి పద్మ, వజ్రమ్మ పాల్గొన్నారు.





## 'ఉస్తాద్ భగత్ సింగ్' నుంచి శ్లోకా ఫస్ట్ లుక్!

పవన్ కళ్యాణ్ - డైరెక్టర్ హరీష్ శంకర్ కాంబోలో రాబోతున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' మూవీలో శ్రీలీలతో పాటు రాశీ ఖన్నా కూడా మరో ఫీమేల్ లీడ్ గా కనిపించబోతున్నారని గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పుడీ విషయాన్ని అధికారికంగా ప్రకటించారు మేకర్స్. 'ఉస్తాద్ భగత్ సింగ్' లో రాశీ పాత్రను పరిచయం చేస్తూ ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల చేశారు. ఇందులో రాశీ 'శ్లోక' అనే పాత్రలో కనిపించబోతున్నట్లు తెలిపారు. పోస్టర్ లో రాశీ మెడలో కెమెరా వేసుకొని స్టైలిష్ గా కనిపించింది. చూస్తుంటే.. సినిమాలో రాశీ ఓ వైల్డ్ లైఫ్ ఫోటోగ్రాఫర్ అన్నట్లుగా అనిపిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇటీవలే హైదరాబాద్ లో కొత్త షెడ్యూల్ ప్రారంభించారు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై. రవి శంకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రాక్ స్టార్ డీఎస్పీ సంగీతం అందిస్తున్నారు. పవన్ ఫ్యాన్స్ ని అలరించే మాస్ అంశాలు, ఎలివేషన్స్, విజిల్ మార్క్ సన్నివేశాలు ఈ సినిమాలో పుష్కలంగా ఉంటాయని తెలుస్తోంది. అంతేగాదు కథ, కథనం పాత్రలు అన్నీ కొత్తగా ఉంటాయని, పవన్ ని ఇప్పటివరకు చూడని ఒక డిఫరెంట్ యాంగిల్ లో చూడబోతున్నారని డైరెక్టర్ హరీష్ శంకర్ తెలిపారు.



## 'వార్ 2' ట్రైలర్ కి ముహూర్తం ఫిక్స్

ఇద్దరు స్టార్ హీరోల కలయికలో భారీ అంచనాలతో రూపొందుతున్న యాక్షన్ థ్రిల్లర్ 'వార్ 2' ట్రైలర్ రాకకు ముహూర్తం ఫిక్స్ అయ్యింది. జులై 25న విడుదల చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. అయితే జులై 25నే ట్రైలర్ విడుదల చేయడానికి ఓ ప్రత్యేకత ఉంది. జూనియర్ ఎన్టీఆర్, హృతిక్ రోషన్ ఇద్దరూ సినీ పరిశ్రమలో అడుగుపెట్టి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని YRF 'వార్ 2' ట్రైలర్‌ను జూలై 25న విడుదల చేయాలని నిర్ణయించింది. 2019 లో బ్లాక్ బస్టర్ విజయాన్ని సాధించిన 'వార్' సీక్వెల్ గా 'వార్ 2' రూపొందించారు. అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో హృతిక్ 'కబీర్' పాత్రలో తిరిగి వస్తుండగా.. ఎన్టీఆర్ మరో కీలక పాత్రలో కనిపించబోతున్నారు. ఇందులో బాలీవుడ్ నటి కియారా అద్వానీ ఫీమేల్ లీడ్ గా నటించింది. 'ఏక్ థా టైగర్', 'వార్', 'పఠాన్', 'టైగర్ 3' వంటి బ్లాక్ బస్టర్ సినిమాలను నిర్మించిన ' యష్ రాజ్ ఫిలిమ్స్' ఈ చిత్రాన్ని నిర్మించింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులతో బిజీగా ఉన్న ఈ సినిమా ఇండిపెండ్స్ డే సందర్భంగా ఆగస్టు 14న పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. తెలుగు, తమిళ్, హిందీ, కన్నడ మొత్తం మూడుకు పైగా భాషల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. జూనియర్ ఎన్టీఆర్ ఈ సినిమాతో బాలీవుడ్ ఎంట్రీ ఇవ్వబోతున్నారు. దీంతో తెలుగు మార్కెట్ పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తోంది యష్ రాజ్ ఫిలిమ్స్. ఈ సినిమా తెలుగు డిస్ట్రిబ్యూషన్ రైట్ సితార ఎంటర్ టైనమెంట్స్ నాగవంశీ భారీ మొత్తానికి కొనుగోలు చేసినట్లె తెలుస్తోంది. ఇప్పటికే విడుదలైన టీజర్ లో హృతిక్-ఎన్టీఆర్ హై ఎండ్ యాక్షన్ సీన్స్ ఫ్యాన్స్ లో ఉత్సాహాన్ని నింపాయి. దీంతో ట్రైలర్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు ఫ్యాన్స్. ఇద్దరు స్టార్ హీరోలను ఒకే స్క్రీన్ పై చూడడం ఫ్యాన్స్ కి డబుల్ ధమాకా అనే చెప్పాలి!




## కోలీవుడ్ హీరో సినిమాలో టాలీవుడ్ స్టార్ హీరో!

గతేడాది 'అమరన్' సినిమాతో బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకున్న కోలీవుడ్ హీరో శివ కార్తికేయన్ తన తదుపరి ప్రాజెక్ట్ ను సుధా కొంగర దర్శకత్వంలో చేస్తున్నారు. 'పరాశక్తి' అనే టైటిల్ తో తెరకెక్కుతున్న ఈ చిత్రం ప్రస్తుతం షూటింగ్ లో బిజీగా ఉంది. అయితే తాజా అప్డేట్ ప్రకారం.. ఈ సినిమాలో టాలీవుడ్ స్టార్ హీరో రానా దగ్గుబాటి కీలక పాత్రలో కనిపించబోతున్నట్లు తెలుస్తోంది. ఇటీవలే మూవీ సెట్స్ నుంచి లీకైన ఓ వీడియోలో రానా స్టైలిష్ లుక్ కనిపించి అభిమానులను ఆకట్టుకున్నారు. గతంలో రజినీకాంత్ 'వెట్టయాన్' సినిమాలో విలన్ పాత్రలో కనిపించి మెప్పించిన రానా.. ఇప్పుడు 'పరాశక్తి' తో మరోసారి కోలీవుడ్ ప్రేక్షకుల హృదయాలను గెలుచుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ సినిమాలో రానా పాత్ర కీలకంగా ఉండబోతుందని తెలుస్తోంది. 'పరాశక్తి' సినిమా 1960ల నేపథ్యంలో సాగే ఒక పీరియడ్ డ్రామాగా రూపొందుతోంది. ఈ సినిమాలో శ్రీలీల ఫీమేల్ లీడ్ గా నటిస్తుండగా.. రవి మోహన్, అథర్వా, గురు సోమసుందరం తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ పొల్లాచ్చిలో జరుగుతున్నట్లు సమాచారం. మునుపటి షెడ్యూల్స్ చెన్నై, చిదంబరం, కారైకుడి, మధురై, కొలంబో వంటి ప్రదేశాల్లో చిత్రీకరించారు.




## ఫైర్ అండ్ అష్ బిగ్ అప్డేట్..

జేమ్స్ కామెరూన్ రూపొందిస్తున్న ప్రతిష్టాత్మక హాలీవుడ్ ప్రాజెక్ట్ "అవతార్: ఫైర్ అండ్ అష్" గురించి సినీప్రేమికుల్లో ఇప్పటికే మంచి ఇంట్రెస్టింగ్ చర్చ నడుస్తోంది. తాజాగా విడుదలైన కొత్త పోస్టర్ ఈ సినిమాపై అంచనాలను భారీగా పెంచేసింది. 'అవతార్' ఫ్రాంచైజీ ఇప్పటికే రెండు భాగాలతో ప్రపంచవ్యాప్తంగా భారీ విజయాలను సాధించింది. ఇప్పుడు మూడో భాగానికి సిద్ధమవుతోంది. ఈ కొత్త పోస్టర్ ద్వారా "వరంగ్" అనే కొత్త విలన్ పరిచయం చేశారు. ఈ పాత్రను ప్రముఖ నటిగా ఎదుగుతున్న ఊనా చాప్లిన్ పోషించనున్నారు. వరంగ్ - "మంగక్వాన్" అనే తెగకు నాయకురాలు - నావీలు నివసించే అగ్నిపర్వతాల సమీపంలోని ప్రమాదకర ప్రాంతంలో జీవించేది. ఆమె గుణ స్వభావాలు, ఆమె కఠిన నిర్ణయాలు కథలో ఆసక్తికర మలుపులను తీసుకురానున్నాయి. దర్శకుడు జేమ్స్ కామెరూన్ తాజా ఇంటర్వ్యూలో వరంగ్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆమె దుర్భర పరిస్థితుల్లో పెరిగిందని, అందువల్లే ఆమె కఠినంగా మారిందన్నారు. అవసరమైతే ఆమె తాను నమ్మినవారి కోసం ఎలాంటి కఠిన చర్యలైనా తీసుకోగలదని తెలిపారు. ఫ్యాన్స్ కోసం మరో గుడ్ న్యూస్ ఏమిటంటే "అవతార్ : ఫైర్ అండ్ అష్" ట్రైలర్‌ను జూలై 25న విడుదలవ్వనున్న 'ది ఫాంటాస్టిక్ ఫోర్: ఫస్ట్ స్టెప్స్' సినిమాతో థియేటర్లలో ప్రదర్శించనున్నారు. ఇక సినిమాను డిసెంబర్ 19, 2025 న ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. కథలో కొత్త విలన్ వరంగ్ ఎంట్రీతో, "అవతార్: ఫైర్ అండ్ అష్" సినిమాపై మరింత హైప్ పెరిగింది. అవతార్ ప్రపంచానికి ఇది ఒక కొత్త కోణాన్ని తెస్తుందని ప్రేక్షకులు ఆశిస్తున్నారు. మరి అవతార్ మూడవ భాగంగా వస్తున్న ఈ మూవీ డిసెంబర్ లో రిలీజై ఎన్ని రికార్డులు సృష్టిస్తుందో చూడాలి.



# పోలీసు సిబ్బంది విధుల్లో సమయపాలన పాటించాలి

**అసాంఘిక కార్యకలాపాలపై దృష్టి సారించాలి - వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్, జూలై 22 (ప్రభాత సమాచారం)**

ప్రతి ఒక్క వార్డుకు పోలీసు అధికారులకు కేటాయించి అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేయాలని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. రానున్న పంచాయతీ, మున్సిపాలిటీ ఎన్నికలకు సంసిద్ధమై ఉండాలన్నారు. మంగళవారం స్థానిక వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నమోదైన కేసులు, కేసుల దర్యాప్తుపై, రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీట్లు, పట్టణంలో జరుగుతున్న నేరాలు తదితర వాటిపై ఆరా తీశారు. సిబ్బందితో మాట్లాడుతూ ప్రతి ఒక్క వార్డుకు విలేజ్ పోలీస్ ఆఫీసర్ (వీపిఓ)ను కేటాయించి సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకుని అసాంఘిక కార్యకలాపాలపై పూర్తి సమాచారాన్ని రాబట్టాలన్నారు. పట్టణంలో ఎలాంటి గంజాయి, డ్రక్స్, గేమింగ్, బెట్టింగ్, నిర్వహించకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీసులు విధుల్లో ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా, క్రమశిక్షణ సమయపాలన పాటించాలని ఆదేశించారు. ప్రజలను పోలీసులు నిరంతరం కనిపెడుతూ ఎలాంటి సమస్యలకైనా నిమిషాల వ్యవధిలో సంఘటనా స్థలాలకు చేరుకొని, సాధ్యమైనంత వాటిని పరిష్కరిస్తూ ప్రజలను పోలీసుల నమ్మకాన్ని మరింత పెంపొందించాలని సూచించారు. ప్రజలకు న్యాయం జరిగినప్పుడు సరైన సమయంలో స్పందించినప్పుడు పోలీసుల కీర్తి ప్రతిష్టలు ఉన్నత శిఖరాలకు చేరుతాయని సూచించారు. సిబ్బంది నిజాయితీతో విధుల నిర్వర్తించాలని సూచించారు. కేసుల నమోదు దర్యాప్తులో ఎలాంటి జాప్యం వహించకుండా నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. కేసుల దర్యాప్తును కేటాయించి ప్రతి ఒక్కరికి సమానమైన విధులు వచ్చే విధంగా




పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ జీవన్ రెడ్డి, సీఐ సునీల్ కుమార్, ఎస్ఐ నాగనాథ్, రమ్య, పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---

## ఉద్యమకారుల
# ముందస్తు అరెస్టు

**జన్నారం, జూలై 22 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ రాష్ట్ర కమిటీ చలో గన్ పార్క్ పిలుపు మేరకు హైదరాబాద్ గన్ పార్కు వెళ్లకుండా తెలంగాణ ఉద్యమకారుడు కమ్మల విజయ ధర్మను జన్నారం పోలీసులు మంగళవారం ఉదయం ముందస్తు అరెస్టు చేశారు. సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుడు కమ్మల విజయ ధర్మ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇలాంటి అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరన్నారు. తెలంగాణ ఉద్యమ కారుల కి ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలన్నారు. ఒక కమిటీ ఏర్పాటు చేసి తెలంగాణ ఉద్యమ కారులను గుర్తించి గుర్తింపు కార్డులు జారీ మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని కోరారు. లేకుంటే రాబోవు రోజుల్లో తెలంగాణ ఉద్యమ కారులంతా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు.



---

# అచ్యుతానంద చేసిన సేవలు మరువలేనివి



**జన్నారం, జూలై 22 (ప్రభాత సమాచారం)**

కేరళ రాష్ట్ర అభివృద్ధికి అచ్యుతానందం చేసిన సేవలు మరువలేనివని, సిపిఐఎం మండల కార్యదర్శి కనికరం అశోక్ అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఇటీవల మృతి చెందిన కేరళ మాజీ ముఖ్యమంత్రి అచ్యుతానందన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అతను రాష్ట్రానికి చేసిన అభివృద్ధిని కొనియాడారు. కొత్త తరం నాయకులు అతని ఆదర్శంగా తీసుకొని అభివృద్ధికి బాటలు వేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కొండగుర్ల లింగన్న అంబటి లక్ష్మణ్ ఆత్రం రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

---

# ఆదర్శ పాఠశాలలో బోనాల పండుగ వేడుకలు

**మంచిర్యాల, జూలై 22 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని రాజీవ్‌నగర్‌లో గల ఆదర్శ పాఠశాలలో మంగళవారం మెహందీ, బోనాలు పండుగ వేడుకలు తెలంగాణ సాంస్కృతి ఉట్టిపడే విధంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేడుకలను ఉద్దేశించి ప్రిన్సిపల్ ముత్యం బుచ్చన్న మాట్లాడుతూ, తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలను గౌరవించాలన్నారు. బోనాలు పండుగ మహంకాళి దేవికి అంకితం చేసిన హిందూ పండుగ అని, కృతజ్ఞతా రూపంగా దేవతకు బోనాలు సమర్పిస్తారని, దీనిని ఆషాఢ మాసంలో, సాధారణంగా జూలై లేదా ఆగస్టు నెలలో జరుపుకుంటారన్నారు. బోనాల పండుగ, మెహందీ సందర్భంగా విద్యార్థులు, మహిళా టీచర్లు ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు. తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని




ప్రతిబింబించేలా విద్యార్థులు ఉత్సాహభరితమైన సాంప్రదాయ దుస్తులు ధరించి నృత్యాలు చేశారు. గోరింటాకు పెట్టుకొని మెహందీ వేడుకలలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

---



## మత్తు పదార్థాలతో
# భవిష్యత్తు ప్రశ్నార్థకం

**ఖానాపూర్, జూలై 22 (ప్రభాత సమాచారం)**

మత్తు పదార్థాలతో భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని లక్షెట్టిపేట ప్రభుత్వాసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీనివాస్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మహాత్మా సంతోష్ సూచించారు. మంగళవారం లక్షెట్టిపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ ప్రోగ్రాంలో పాల్గొన్నారు. మత్తు పదార్థాలు భవిష్యత్తును ప్రశ్నార్థకంలో పడేస్తాయని వారన్నారు.

## ఎలాంటి షరతులు లేకుండి
# రూ.2 లక్షల రుణమాఫీ చేయాలి

**ఆసిఫాబాద్, జూలై 22 (ప్రభాత సమాచారం)**

ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ చేయాలని జాతీయ మానవహక్కుల కమిటీ జిల్లా ఛైర్మన్ రాథోడ్ రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆ సంఘం నా యకులు జిల్లా అదనపు కలెక్టర్లు దిపక్ తివారీ డేవిడ్‌లను వేర్వేరుగా కలిసి వినతిపత్రం అందజేశారు. రుణమాఫీ కాక అనేక మంది రైతులు బయట ప్రైవేటు వ్యక్తుల నుంచి అధిక వడ్డీలకు అప్పు తెచ్చి బ్యాం కులకు చెల్లించి ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## సింగరేణి మెడికల్ కార్డు
# పునరుద్ధరణకు అవకాశం

**మందమర్రి, జూలై 22 (ప్రభాత సమాచారం)**

మందమర్రి జీఎం కార్యాలయంలో సింగరేణి విశ్రాంత కార్మికులు, వారి భార్యలు మెడికల్ కార్డు పునరుద్ధరణ చేయించుకొనేం దుకు అవకాశం కల్పి స్తున్నట్లు పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గతేడాది నవంబరులో ఉద్యోగులు లైవ్ సర్టి ఫికెట్ సమర్పించాల్సి ఉండగా ఏరియాలోని 725 మంది అందజేయలే దన్నారు. కార్డు రెన్యువల్ చేయించుకోకపోతే వైద్య సేవలు పొందేందుకు ఇబ్బందులు తలెత్తుతాయని పేర్కొన్నారు. సంబం ధిత ధ్రువపత్రాలను ఆన్ లైన్ సమర్పించి కార్డు పునరుద్ధరణ చేయించుకోవాలని సూచించారు.

---

# ఇందిరమ్మ ఇండ్ల నమోదు సకాలంలో పూర్తి చేయాలి

**జైపూర్, జూలై 22 (ప్రభాత సమాచారం)**

ఆవాస్ యోజన యాప్‌లో ఇందిరమ్మ ఇండ్ల నమోదు సకాలంలో పూర్తి చేయాలని ఎంపీడీవో సత్యనారాయణ సూచించారు. ఎంపీఓ శ్రీపతి బాపురావుతో కలిసి మంగళవారం టేకుమట్ల గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో నిర్వహిస్తున్న ఆవాస్ యోజనయాప్‌నందు ఇందిరమ్మ ఇండ్ల నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. గ్రామానికి సంబంధించి మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను సకాలంలో నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శితో పాటు లబ్ధిదారులను ఆదేశించారు. అనంతరం, ఎంపీఓ శ్రీపతి బాపు రావు మొబైల్ ఆప్ ఇన్స్పెక్షన్‌లో భాగంగా టేకుమట్ల, నర్సింగాపూర్ గ్రామాలలో నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్యక్రమాలను పరిశీలించారు. సెగ్రిగేషన్ షెడ్‌ను పరిశీలించి వర్మి కంపోస్ట్ ఎరువును తయారు చేయాలని, నర్సరీని సందర్శించి మొక్కలను గృహాలకు పంపిణీ చేయాలని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు తీసుకోవాలని, రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా చూడాలని సూచించారు. స్వచ్ఛమైన త్రాగునీటిని సరఫరా



చేయాలని తెలిపిన ఆయన గ్రామ పంచాయతీ రికార్డులు తనిఖీ చేశారు. కార్యక్రమంలో కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ కాంక్ష, ఏపీఓ బి బాలయ్య, పంచాయతీ కార్యదర్శులు శ్రావణి, సుప్రియ గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రిని కలిసిన ఎంపీ నగేష్

## పలు అభివృద్ధి పనుల విషయంపై వినతిపత్రం అందజేసిన ఎంపీ



**ఆదిలాబాద్, జూలై 22 (ప్రభాత సమాచారం)**
కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను ఎంపీ గోడం నగేశ్ మంగళవారం ఢిల్లీలో కలిశారు. ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలోని పలు అభివృద్ధి పనుల విషయంపై వినతిపత్రం అందించారు. జిల్లా కేంద్రంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం, కాజిపేట- హౌరా వయా మంచిర్యాల, కాగజ్‌నగర్ రైలు, ఆదిలాబాద్‌లోని ఎల్సీనంబర్ 29, 30 మార్పుపై విన్నవిం చారు. అలాగే కాగజ్ నగర్ రైల్వేస్టేషన్లో వందే భారత్ రైలు ఆపితే ప్రయాణికులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని కోరారు. ఈ అంశాలపై మంత్రి సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు ఇచ్చినట్లు ఎంపీ వివరించారు. బల్దియా డీఈఈగా సందీప్ కైలాస్ నగర్: అదిలాబాద్ మున్సిపల్ డీఈఈగా సందీప్ నియామకమయ్యారు. మంచిర్యాల జిల్లా మందమర్రి మున్సిపల్లో ఏఈగా పనిచే స్తున్న ఆయనకు డీఈఈగా పదోన్నతి కల్పించిన ప్రభుత్వం ఆదిలాబాద్ మున్సిపాలిటీకి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.




## ప్రశంస పత్రాల అందజేత

**కుభీర్, జూలై 22 (ప్రభాత సమాచారం)**
వివిధ సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎన్సీసీ విద్యార్థులకు మంగళవారం మండల కేంద్రం కుభీర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు ప్రశంస పత్రాలను అందజేయడం జరిగింది. కుబీర్ తో పాటు పార్డి(బీ) తదితర గ్రామాలలో వైద్య శిబిరాలు, వివిధ పండుగలు, సప్తమి వేడుకలు సందర్భంగా ఎన్సీసీ ఆధ్వర్యంలో విద్యార్థులు చేసిన సేవలను పలు ఉపాధ్యాయులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గంగాధర్, దత్తాత్రి, గంగారామ్, పార్థసారథి,రాజేశ్వర్, శ్యామ్, తదితర ఉపాధ్యాయ బృందం ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## యూజీసీ నెట్ అర్హత పరీక్షలో ప్రతిభ

**ఖానాపూర్, జూలై 22 (ప్రభాత సమాచారం)**



ఖానాపూర్ కు చెందిన తునికి శ్రీ చరణ్ దేశ వ్యాప్తంగా నిర్వహించిన యుజిసి నెట్ అర్హత పరీక్షలో విశేష ప్రతిభ కనబరిచాడు. కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్ ఎంసీఏ విభాగంలో ఆయన 142 మార్కులు 94.05శాతం సాధించారు. దేశంలోని ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయాల అసిస్టెంట్ ప్రొఫెసర్ గా ఉద్యోగం పొందడానికి పీహెచ్‌డి ప్రోగ్రాంలో చేరడానికి అర్హత సాధించానని శ్రీ చరణ్ తెలిపారు.

## శాంతయ్య కుటుంబానికి అండగా ఉంటాం

**జన్నారం, జూలై 22 (ప్రభాత సమాచారం)**
కువైట్ దేశంలో చిక్కుకున్న జన్నారం మండలం రాంపూర్ గ్రామానికి చెందిన గొర్రె శాంతయ్య కుటుంబ సభ్యులకు మంగళవారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబానికి ప్రభుత్వపరంగా అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని, శాంతయ్యను కువైట్ దేశం నుంచి దేశానికి రప్పించే విధంగా ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముజఫర్ అలీ ఖాన్, సీనియర్ నాయకులు సయ్యద్ ఇసాక్, మండల ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మామిడిపల్లి ఇందయ్య, రాంపూర్ మాజీ సర్పంచ్ అలుగునూరి పద్మారావు, సయ్యద్ సమీర్, నాయకులు పాల్గొన్నారు.

## అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకుంటాం

**నార్నూర్, జూలై 22 (ప్రభాత సమాచారం)**
ప్రజలను మోసం చేసి డబ్బులు వసూలు చేసే అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ ప్రభాకర్ హెచ్చరించారు. మంగళవారం సీఐ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు.. గాదిగూడ మండలానికి చెందిన జగ్నక భీంరావ్ దగ్గర ఉద్యోగం ఇప్పిస్తానని రూ. 50 వేలు తీసుకోని మోసం చేసిన నాంపల్లి సంతోష్ అనే వ్యక్తిపై బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఉద్యోగాలు ఇస్తామని చెప్పే వారి మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. అమాయక ప్రజలను మభ్యపెట్టి మోసం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఉద్యగం ఇప్పిస్తా మని ఎవరైనా వస్తే పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు.

## ముందస్తుగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**ఇచ్చోడ, జూలై 22 (ప్రభాత సమాచారం)**
ఇచ్చోడ మండలంలోని ముఖరా(కే)లో మంగళ వారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముం దుస్తు జన్మదిన వేడుకలను గ్రామస్తులు నిర్వహిం చారు. పంట పొలాల్లో కేటీఆర్ చిత్రపటానికి పుష్పా భిషేకం చేశారు. మళ్ళీ పల్లెల్లో సంక్షేమ పథకాలు అందాలంటే బీఆర్ఎస్ ప్రభుత్వం రావాలి మళ్ళీ కారే కావాలి అంటూ పంట పొలాల్లో కేటీఆర్ చిత్రపటానికి పుష్పాభిషేకం చేశారు. మళ్ళీ రైతు రాజు కావాలంటే, మళ్ళీ తెలంగాణకు కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని, కేసీఆర్ పాలనలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందాయని, ప్రతి రంగంలో అభివృద్ధి జరిగిందని పేర్కొన్నారు. మాజీ సర్పంచ్ గాడ్గేమీనాక్షి, మాజీ గాడ్గే సుభాష్, ఎంపీటీసీ పాల్గొన్నారు.

## విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయండి

**ఆదిలాబాద్, జూలై 22 (ప్రభాత సమాచారం)**
విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నేడు తలపెట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గెడం కేశవ్ కోరారు. జి ల్లా కేంద్రంలోని పీడీఎస్ యూ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18నెలలు గడుస్తున్నా విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందన్నారు. పెండింగ్ ఫీజురీయిం బర్స్మెంట్, స్కాలర్షిప్ వెంటనే విడుదల చేయాలన్నారు. బంద్‌కు సహకరించాలని కోరారు.

## అచ్యుతానందని మృతి పట్ల సంతాపం

**నిర్మల్, జూలై 22 (ప్రభాత సమాచారం)**




సిపిఎం నేత కేరళ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ అచ్యుతానందన్ మృతి పట్ల సిపిఎం పార్టీ మంగళవారం తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేసింది. ఆయన చిత్రపటానికి పార్టీ నేతలు, కార్యకర్తలు పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు పసియుద్దీన్ శంభు తిలక్ దిగంబర్ తదితరులు పేర్కొన్నారు.

## రుణమాఫీ చేయాలి

**ఆసిఫాబాద్, జూలై 22 (ప్రభాత సమాచారం)**
రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఎలాంటి షరతులు లేకుండా 2 లక్షల రూపాయల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని కోరుతూ మంగళవారం జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్ సభ్యులతో కలిసి జిల్లా అడిషనల్ కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్ లకు వినతి పత్రం అందజేశారు. ఎన్ హెచ్‌ఆర్సి జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్ మాట్లాడుతూ జిల్లాలోని అనేక మంది రైతులు బయట వ్యక్తుల నుంచి వడ్డీతో అప్పులు తీసుకొచ్చి బ్యాంకులకు పంట రుణాలు చెల్లించారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు రెండు లక్షల షరతులు లేని రుణమాఫీ వర్తింపజేసి ఆదుకోవాలని కోరారు.



## ఎడ్లబండిపై వాగు దాటిన ఎమ్మెల్యే



**వాంకిడి, జూలై 22 (ప్రభాత సమాచారం)**
ఉధృతంగా ప్రవహిస్తున్న వాగు దాటడం ప్రమాదమని తెలిసిన.. కడసారి చూపు కోసం ఎమ్మెల్యే కోవలక్ష్మి తన చెల్లె మర్సకోల సరస్వతితో కలిసి ఎడ్లబండిపైవాగు దాటారు. వాంకిడి మండలం ఖనర్‌గాం జీపీ పరిధిలోని రోహిణి గూడ గ్రామానికి చెందిన ఏఎస్ఐ పెందుర్ రవీందర్ అనా రోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. అతని కడసారి చూసేందుకు ఎమ్మెల్యే సాహసం చేశారు. మారుమూల గిరిజన గ్రామాల్లోని వాగులపై వంతెనలేని.. అత్యవసర పరిస్థితుల్లో తీవ్ర ఇబ్బందులకు గురవుతు న్నారని.. రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని అసంపూర్తిగా ఉన్న వంతెనలు పూర్తి చేయాలని కోరారు.



## గోరింటాకు వేడుకలు

**మంచిర్యాల, జూలై 22 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో మంగళవారం గోరింటాకు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు ఒక చోట కూర్చొని ఒకరికి ఒకరు గోరింటాకు పెట్టుకున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ అనూష గోరింటాకు పెట్టుకోవడం వల్ల కలిగే లాభాలను వివరించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి సునీత, ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారులు, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనం నడిపిన లారీ డ్రైవర్‌కు ఏడేళ్ల జైలు

**ఆదిలాబాద్, జూలై 22 (ప్రభాత సమాచారం)**
మద్యం తాగి వాహనం నడిపి ఒక నిండు ప్రాణం బలిగొన్న లారీ డ్రైవర్కు ఏడేళ్ల జైలు శిక్ష, రూ. పది వేల జరిమానా విధిస్తూ ఆదిలాబాద్ సీనియర్ సివిల్ జడ్జి సి.ఎం.రాజ్యలక్ష్మి మంగళవారం తీర్పును వెలువరించారు. లైజన్ అధికారి జి. పండరి తెలిపిన వివరాల ప్రకారం.. జైనథ్ మండలం బాలాపూర్‌కు చెందిన సెనగరపు రవి(43) 2022 మే 15న ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా మార్గమధ్యంలో లారీ ఢీకొంది. లారీ చోదకుడు బల్జీందర్ సింగ్ మద్యం మత్తులో నిర్లక్ష్యంగా వాహనాన్ని నడపటం వల్ల బాధితుడు ప్రమాదానికి గురై మృత్యువాతపడ్డాడు. పోలీసులు కేసు నమోదునివేదికను కోర్టుకు సమర్పిం చారు. లైజన్ అధికారి జి. పండరి, కోర్టు విధుల పోలీసు అధికారి ఎంఏ జమీర్ ప్రవేశ పెట్టిన 15 మంది సాక్షులను పబ్లిక్ ప్రాసిక్యూటర్ షాహీన్ సుల్తానా విచారించి నేరాన్ని రుజువు చేశారు.

## స్థలాన్ని ఆక్రమించిన ముగ్గురిపై కేసు

**ఆదిలాబాద్, జూలై 22 (ప్రభాత సమాచారం)**
మావల పోలీస్ స్టేషన్ పరిధిలో ని కేఆర్కే కాలనీలో సర్వే నంబర్ 68లో గల 318 నంబర్ ప్లాట్ను ఆక్రమించుకుని ఇంటి నిర్మాణం చేపట్టిన ముగ్గురిపై మంగళవారం కేసు నమోదు చేసినట్లు సీఐ స్వామి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. కేఆర్కే కాలనీకి చెందిన మహ్మద్ అబ్దుల్ వసీమ్, ఆయన తల్లి షేక్ సలీమా బేగం పేరిట గతంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరైంది. దీంతో ఆమె అక్కడ ఇంటి నిర్మాణం చేపట్టింది. కేఆర్ కాలనీకి చెందిన మోర విజయలక్ష్మి, జాంజిరాల వరలక్ష్మి, రవి ఆ ఇల్లును కూల్చివేసి నకిలీ పత్రాలు సృష్టించి ప్లాట్ కబ్జా చేశారు. అంతే కాకుండా అక్కడ కొత్త ఇంటి నిర్మాణం చేపట్టారు. దీంతో మహ్మద్ అబ్దుల్ వసీమ్ ఈనెల 20న పో లీసులకు ఫిర్యాదు చేయగా వారిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

# చేతి వృత్తులకు ప్రోత్సాహం

**ఉత్పత్తుల మేళాను ప్రారంభించిన బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ రమేష్- ఉత్పత్తుల మేళాకు స్పందన**



**బెల్లంపల్లి, జూలై 22 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం స్వయం సహాయక మహిళా సంఘం సభ్యులు తయారు చేసిన ఉత్పత్తులను ప్రదర్శించారు. ఉత్పత్తుల మేళాను బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ రమేష్ ప్రారంభించారు. వందరోజుల ప్రణాళికలో భాగంగా స్వయం సహాయక మహిళా గ్రూపులు 50వ రోజును విజయవంతంగా పూర్తి చేసుకున్నాయి. ఈ 50 రోజుల్లో తయారుచేసిన రకరకాల ఉత్పత్తులను మేళా ద్వారా తమ ప్రతిభ పాటవాలను చాటు కున్నారు. స్వయం సమృద్ధి కోసం మహిళల అభివృద్ధి కోసం తలపెట్టిన వంద రోజుల ప్రణాళిక కార్యక్రమం మహిళల్లో ఉత్పత్తుల తయారు నైపుణ్యతను అభివృద్ధి చేసిందని చెప్పవచ్చు. ఉత్పత్తుల మేళాలో మహిళా సంఘాల సభ్యుల్లో దాగి ఉన్న సృజనాత్మకత వెలుగులోకి వచ్చింది. ఆహార ఉత్ప త్తులు, వస్త్రాలు రకరకాల ఉత్పత్తులను స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులు సభ్యులు ఈ మేళాలో ప్రదర్శిం చారు. ఉత్పత్తుల మేళాకు విశేషమైన స్పందన కనిపించింది. మహిళా సంఘాల సభ్యులు తయారు చేసిన ఉత్పత్తులను సరసమైన ధరలకు విక్రయించారు. ఈ సందర్భంగా మున్సి పల్ కమిషనర్ తన్నీరు రమేష్ మహిళా సంఘాల సభ్యులు తయారు చేసిన ఉత్పత్తులను పరిశీలించారు. ఆహార ఉత్ప త్తులు వస్త్రాలు ఇతర గృహోపకార వస్తువులను ఆయన చూశారు. ఉత్పత్తులు తయారీలో మహిళా సంఘాల సభ్యుల కమిషనర్ రమేష్ అభినందించారు. మిగిలిన 50 రోజులను కూడా మహిళా సంఘాల సభ్యులు ఇదే స్ఫూర్తితో మరి నువ్వు ఉత్పత్తులను తయారుచేసి వందరోజుల ప్రణాళికను పరిపూర్తి మున్సిపల్ కమిషనర్ రమేష్ కోరారు. ఈ కార్యక్రమంలో టీ ఎంసీ దుర్గయ్య, స్వయం సహాయక మ హిళాసంఘాల ఆర్పీలు, సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రతీ రైతు ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలి

**మంచిర్యాల, జూలై 22 (ప్రభాత సమాచారం)**



జిల్లాలో వ్యవసాయ భూమి ఉన్న ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి ఛత్రు నాయక్ కోరారు. రైతు నేస్తం కార్యక్ర మంలో భాగంగా మం గళవారం మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని ముల్కల రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎక్కడైతే భూమి ఉన్నదో సమీప రైతు వేదికలో నమోదు చేసుకోవాలని, తద్వారా కేంద్ర ప్రభుత్వం పథకాల వల్ల వచ్చే లబ్ధిని రైతులు పొందగలరని సూచించారు. జిల్లాలో యూరియా కొరత లేదనీ, సరిపడా యూరియా జిల్లాలో మార్క్ ఫెడ్ ద్వారా పంపిణీ జరుగుతుందని, రైతు ఆధార్ కార్డుతో ఈపాస్ మెషీన్ ద్వారా యూరియా కొనుగోలు చేయాలన్నారు. ఒక వరి పంట కాలంలో 60 నుంచి 70 కిలోల యూరియా, ఒక బస్తా పొటాష్, ఒక బస్తా టీపీపీ మూడు దఫాలుగా ప్రతి 30 రోజులకు పంటకి వేసుకోవాలన్నారు. అలాగే పచ్చి రొట్ట పూత దశలో ఉన్నప్పుడు దాన్ని కలియ దున్ని ఒక బస్తా డి ఏ పి కి బదులుగా, సింగిల్ సూపర్ పాస్పేట్ నీ వినియోగిస్తే పచ్చి రొట్టా మురిగి, భూమికి సూక్ష్మ పోషకాలు స్థూల పోషకాలు పంటకి అందుతాయని సూచించారు. పొలం గట్లవెంట కంది పంటను, కూరగాయలు వేస్తే రైతు కుటుంబానికి అదనపు ఆదాయం సమకూరు తుందనీ, సంప్రదాయ పంటలైన వరి, పత్తి పంటలు కాకుండా పప్పు దినుసులు వేయాలన్నారు. ప్రస్తుతం సబ్సిడీ ఉన్న ఆయిల్ పామ్ పంటలు వేసేందుకు రైతు లు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడిఏ అనిత, హాజీపూర్ ఏ ఓ క్రిష్ణ, ఆత్మ డైరెక్టర్ కుమార్ యాదవ్, ఫెర్టిలైజర్ డీలర్స్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రావు ఇతర డీలర్స్, ముల్కల్ల గ్రామ అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

## అచ్యుతానందన్ సేవలు మరువలేనివి

**మంచిర్యాల, జూలై 22 (ప్రభాత సమాచారం)**
ప్రజా నాయకుడు అచ్యుతానందన్ సేవలు మరువలేనివని సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని చార్వాక ట్రస్ట్ హాల్ లో కేరళ మాజీ ముఖ్యమంత్రి అచ్యుతానందన్ కు సీఐటీయూ అధ్వర్యంలో శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సంద ర్భంగా జిల్లా మాజీ కార్యదర్శి సంకెరవితో కలిసి మాట్లాడారు. కేరళ రాష్ట్రంలో 80 సంవత్సరాలుగా ప్రజల కోసం పనిచేసిన నాయకుడు, ఉద్యమాల సందర్భంగా అనేక అక్రమ కేసుల్లో జైల్ జీవితం గడిపిన నాయకుడని కొనియాడారు. మచ్చ లేని నాయకుడిగా, ప్రజా ప్రతినిధిగా కష్ట జీవుల కోసం పని చేశారని, అచ్యుతానందన్ మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజేందర్, కృష్ణ, మల్లేష్, అనసూయ, జిలానీ, రమేష్, శివ, వినేష్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన





**నిర్మల్, జూలై 22 (ప్రభాత సమాచారం)**
మంగళవారం నిర్మల్ గ్రామీణ మండలం రత్నపూర్ కాండ్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజరు రామ్ గోపాల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎల్డిఎం మాట్లాడుతూ, విద్యార్థులంతా పాఠశాల స్థాయి నుంచే ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలన్నారు. బ్యాంకింగ్ వ్యవస్థను అర్థం చేసుకోవడం, సైబర్ నేరాల పట్ల అప్రమత్తత, పొదుపు, తదితర బ్యాంకింగ్ కార్యకలాపాలు అన్ని ఆర్థిక అక్షరాస్యతకు సంబంధించినవేనని అన్నారు. బ్యాంకింగ్ కార్యకలాపాకు విని యోగించే వివిధ రకాల ఫారములను గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థుల కుటుంబాల నిత్యజీవితంలో అవసరమగు పంట, విద్య, గృహ, వాహన, తదితర రుణాల వివరాలను అర్థమయ్యేలా విద్యార్థులకు చెప్పారు. విద్యా ర్థులకు పొదుపుపై అవగాహన కల్పిస్తూ భవిష్యత్తు కోసం ఆర్థికంగా ఇప్పటి నుంచే స్థిరమైన ప్రణాళికతో సన్నద్ధంగా ఉండాలన్నారు. చిన్నచిన్న పొదుపులను అలవాటు చేసుకో వాలని ఈ సందర్భంగా వారు సూచించారు. నేటి సాంకేతిక యుగంలో ఎన్నో ఆర్థిక నేరాలు జరుగుతున్నాయని వాటిపట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. బ్యాంకు రుణాలు పొందుటలో కీలకపాత్ర వహించే సిబిల్ స్కోర్ విధానాన్ని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకుంటాం

**గోదావరిలో తెలంగాణ వాటను వదులుకునే ప్రసక్తే లేదు**

**బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు బడికల శ్రావణ్**

**బెల్లంపల్లి, జూలై 22 (ప్రభాత సమాచారం)**
చంద్రబాబుతో చీకటి ఒప్పందం చేసుకున్నా రేవంత్ రెడ్డిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని, బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకుంటామని బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు బడికల శ్రావణ్ అన్నారు. బెల్లంపల్లి ప్రభుత్వ జూనియర్ కళా శాలలో మంగళవారం బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో విద్యా ర్థులకు ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బనకచర్ల ద్రోహాన్ని బద్దలు కొట్టి ఆంధ్రప్రదేశ్ జలదోపిడిని అడ్డుకొని తీరు తామని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సహ కారంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్రమంగా నిర్మించనున్న బనకచర్ల ప్రాజెక్ట్ తో తెలంగాణకు జరిగే అన్యాయంపై విద్యార్థులకు అవగాహన ఉండాలన్నారు. పోలవరం ప్రాజెక్టు నుంచి 200 టీఎంసీల గోదావరి జలాలను రాయలసీమకు తరలించడం కోసం ఏపీ నిర్మించతలపెట్టిన అక్రమ ప్రాజెక్టే పోలవరం-బనకచర్ల లింకు ప్రాజెక్టు, పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అడుగులకు మడుగులు ఒత్తుత్తు ఈనాడు తెలంగాణ రాష్ట్రం నీళ్లను ఆంధ్రకు దోచిపెట్టడానికి రేవంత్ రెడ్డి చీకటి ఒప్పందాలకి చరమగీతం పాడాలన్నారు. అదేవిధంగా విద్యార్థులకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేయడం దుర్మార్గమని విమర్శించారు. ఇంత వరకు స్కాలర్షిప్ ఇవ్వలేదనీ, విద్యార్థులకు ఇస్తామన్న ఐదు లక్షల విద్య భరోసా కార్డు లు లేవని, విద్యార్థినిలకు స్కూటీలు ఇవ్వలేదని దుయ్యబట్టారు. అధికారంలోకి రాగానే నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని సీఎం మోసం చేశారని విమర్శించారు. ఎస్సీ ఎస్టీ విద్యార్థులు పది పాస్ అయితే రూ.10 వేలు, ఇంటర్మీడియట్ పాస్ అయితే రూ.15 వేలు, డిగ్రీ పాస్ అయితే రూ.25 వేలు, పీజీ పాస్ అయితే రూ. లక్ష, ఎం ఫిల్, పిహెచ్డి పూర్తిచేస్తే రూ.5 లక్షలు ఇస్తామని ఘోరంగా రేవంత్ రెడ్డి సర్కార్ విద్యార్థులను మోసగిం చిందన్నారు. తక్షణమే గోదావరి బనకచర్ల లింకు ప్రాజె క్టును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో భవిష్యత్తులో బిఆర్ఎస్ పార్టీ లక్షల మంది విద్యార్థులతో రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ముట్టడిస్తామని హెచ్చరించా రు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ బెల్లంపల్లి పట్టణ అధ్యక్షు డు అడెపు అరుణ్, కార్యదర్శి సుమంత్, సీనియర్ నా యకులు మురుకురి శ్రావణ్, దార రోషన్, అజయ్, విష్ణు, సాయి కిరణ్, సంతోష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓరియంట్ ఎన్నికలపై తేలని నిర్ణయం



**కాసిపేట, జూలై 22 (ప్రభాత సమాచారం)**
దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీ గుర్తింపు సంఘం ఎన్నికలకు సంబంధించి కార్మిక శాఖ ఇంకా నిర్ణయం ప్రక టించలేదు. దీంతో కార్మిక శాఖ తీరును వ్యతిరేకిస్తూ హైకో ర్టులో ఓరియంట్ సిమెంట్ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ యూనియ న్ వేసిన కేసులో పలుసార్లు హైకోర్టు సూచించినా కార్మికశాఖ అధికారులు సాగదీస్తూ.. దాటవేస్తూ వస్తున్నారు. గుర్తులు కేటాయించి ఎన్నికల తేదీ, షె డ్యూల్ ప్రకటించ కపోవడంతో కోర్టు మంగళవారం ప్రక్రియ ప్రారంభించి వివరాలు ఇవ్వాల్సిందిగా అ ధికారులకు సూచించింది. డీసీఎల్ సెలవులో ఉన్న ట్లు అధికారులు కోర్టుకు తెలుపగా కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఒక్క రోజులో ఎన్నికల తేదీ తెలపాలని చెప్పడంతో అధికారులు వారం గడువు కోరారు. దీంతో రెండు రోజులు గడువు ఇచ్చి గురు వారం షెడ్యూల్ ప్రక్రియ ప్రారంభించి వి వరాలు అందించా ల్సిందిగా కోర్టు ఆదేశించినట్లు తెలిసింది. అధికారులపై రాజకీయ ఒత్తిళ్లు ఉండగా జాప్యం చేస్తూ స్థానిక ఎన్నికల వరకు సాగదీయా లని చూస్తున్నట్లు సమాచారం. కోర్టు ఆదేశాలు అ మలవుతాయా? అధికారుల పన్నాగమే పైచేయి అ వుతుందా? అనేది చర్చనీయాంశమైంది.

# స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

## ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్, జూలై 22 (ప్రభాత సమాచారం)**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు బీజేపీ శ్రేణులు సంసిద్ధం కావాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు. మంగళవారం భోరాజ్ మండలలో నిర్వహించిన పార్టీ వర్క్ షాప్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.. ఈ సందర్భంగా పెండల్‌వాడకు చెందిన పలువురు కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు బీజేపీ పార్టీలో చేరగా.. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత ఉందని, గత పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ ప్రజలకు చేసింది ఏమీ లేదని ఆరోపించారు. గ్రామాలలో బీజేపీకి మంచి ఆదరణ లభిస్తోందని, ప్రతి ఒక్క కార్యకర్త బూత్ స్థాయి నుంచి పని చేయాలని సూచించారు. రాబోవు ఎన్నికల్లో బీజేపీ గెలుపుకు మంచి అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. రాబోయే ఎన్నిక ల్లో బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు బ్రహ్మానంద్, మండల ఇంచార్జ్ దినేష్ మాటోలియా, విజయ్, అశోక్ రెడ్డి, సన్నీ, కరుణాకర్ రెడ్డి, రాందాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు



## అతివేగానికి
# నిండు ప్రాణం బలి



**బోథ్, జూలై 22 (ప్రభాత సమాచారం)**

బోథ్ మండల కేంద్రంలోని పొచ్చర క్రాస్ రోడ్డు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం ఒకరు మృతి చెందగా మరొకరికి గాయాలయ్యాయి. ఎస్సై శ్రీ సాయి తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం కారులో మల్యాల శశి కాంత్ అనే యువకుడుతో పాటు మరో యువతి ప్రయాణిస్తున్నారు. కారు అతివేగంగా వెళ్లడంతో పల్టీ కొట్టగా ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే క్షతగాత్రులను ఆదిలాబాద్ రిమ్స్ కు తరలించగా చికిత్స పొందుతూ శశికాంత్ మరణించగా, యువతి ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడి చికిత్స పొందుతున్నట్లు ఎస్సై శ్రీ సాయి పేర్కొన్నారు. కారును అతివేగంగా అజాగ్రత్తగా నడపడమే ప్రమాదానికి కారణమని తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# అప్పుల బాధతో ఆత్మహత్య

**దిలావర్‌పూర్, జూలై 22 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండలంలోలం గ్రామానికి చెందిన భీమన్న(35) అనే వ్యక్తి పెళ్లికి చేసిన అప్పులు తీర్చలేక మంగళవారం ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. రెండు నెలల క్రితం కూతురు పెళ్లి చేయగా.. గ్రామంలో ప్రైవేటు వారి వద్ద మూడు లక్షల వరకు అప్పు చేసినట్లు తెలిపారు. అయితే ఈసారి పంటలు ఆశాజనకంగా లేకపోవడంతో అప్పు తీర్చలేమన్న బెంగతో ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేసినట్లు పోలీసులు వివరించారు.

# కల్తీ కల్లు స్థావరంపై దాడులు



**ఆదిలాబాద్, జూలై 22 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలంలో ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారులు దాడులు నిర్వహించారు. సుంకిడికి చెందిన ముత్యంపేట బాబాగౌడ్ వద్ద 40 లీటర్ల కల్తీ తెల్ల కల్లు పట్టుబ డిందని ఎక్సైజ్ సీఐ విజేందర్ తెలిపారు. ఏడాది కాలంలో 2 సార్లు ఇదే తరహాలో విక్రయాలు జరుపుతూ పట్టుబడ్డారన్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు పేర్కొన్నారు. దాడుల్లో ఎన్ ఫోర్స్ మెంట్ ఇన్ స్పెక్టర్ అక్బర్ హుస్సేన్, సిబ్బంది ఉన్నారు.

# పిడుగుపాటుతో ఎద్దు మృతి

**జైపూర్, జూలై 22 (ప్రభాత సమాచారం)**

వేలాలలో పిడుగు పడి రైతు మల్లేష్ చెందిన ఎద్దు మంగళవారం మృతి చెందింది. వ్యవసాయ అవసరాలకు చేదోడు వాదోడుగా ఉన్న ఎద్దు మృతి చెందడంతో బాధాకరంగా ఉందని బాధితులు మల్లేష్ వాపోయాడు. ఎద్దు విలువ 45,000 ఉంటుందని పేర్కొన్నారు.



# శనగగింజ గొంతులో ఇరుక్కొని చిన్నారి మృతి

**కౌటాల, జూలై 22 (ప్రభాత సమాచారం)**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో తీవ్ర విషాద ఘటన చోటు చేసుకుంది. ఆడుకుంటూ వెళ్లిన ఓ చిన్నారి గొంతులో శనగ గింజ ఇరుక్కుపోవడంతో ఊపిరి ఆడక మరణించింది. పోలీసుల వివరాల ప్రకారం కొమురంభీం జిల్లా కౌటాల మండలం కనికిలో ఈ ఘటన జరిగింది. శనగగింజలు తింటూ ఇంటి ముందు ఆడుకుంటున్న నాలుగేళ్ల చిన్నారికి అకస్మాత్తుగా ఓ శనగ విత్తనం గొంతులో ఇరుక్కుపోయింది. ఊపిరి ఆడక విలవిలలాడుతున్న చిన్నారిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించగా అప్పటికే చిన్నారి మృతి చెందినట్టు వైద్యులు ధ్రువీకరించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నారు. కాగా అంత వరకు తమ కళ్ళముందు ఆడుకుంటున్న చిన్నారి మృత్యువు పాలవడంతో తల్లిదండ్రులు, శోక సముద్రంలో మునిగిపోయారు.





## పేదింటి బిడ్డకు ఆర్థిక భరోసా
# కల్యాణ లక్ష్మి, షాదీముబారక్
### కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోవలక్ష్మి

**ఆసిఫాబాద్, జూలై 22 (ప్రభాత సమాచారం)**

పేదింటి బిడ్డకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కళ్యాణ లక్ష్మి పథకం ఎంతో తోడ్పడుతుందని ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. మంగళవారం తిర్యాణీ మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో 38 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. పేదల ఆర్థిక చేయూత అందించేలా ముఖ్య ఉద్దేశంతో బీఆర్ఎస్ సర్కార్ ఈ పథకాన్ని ప్రవేశ పెట్టిందని. ప్రస్తుతం కాంగ్రెస్ ఎన్నికల సమయంలో లక్ష రూపాయలు. తులం బంగారం ఇస్తామని చెప్పారని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తులం బంగారం కూడా ఇవ్వాలన్నారు.

# పిడుగు పడి రైతు మృతి

**కౌటాల, జూలై 22 (ప్రభాత సమాచారం)**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం తలోడీ గ్రామ శివారులో మంగళవారం ఎడ్ల బండి పై పిడుగు పడింది. వ్యవసాయ పనులు చేసుకుని ఇంటికి ఏమాజీతో పాటు నలుగురు తిరిగివస్తుండగా, ఒక్కసారిగా ఎడ్ల బండి పిడుగు పడింది. భారీ వర్షానికి తలోడి శివారులో సాయంత్రం వర్షం పడగా తలోడి గ్రామానికి చెందిన చాట్లే ఏమాజీ (50) ఎడ్లబండి నడుపుకుంటూ, పిడుగు పడడంతో ఏమాజీతో పాటు కుమారుడు అజయ్‌కి తీవ్ర గాయాలయ్యాయి. పిడుగు పాటుతో కుటుంబ సభ్యులు ఒక్కసారి అరుపులు, కేకలు వేయడంతో స్థానికంగా ఉన్నవారు గమనించి వారిని 108లో ఆస్పత్రికి తరలిస్తుండగా, ఎమాజీ మృతి చెందగా, ఎడ్ల బండిలో ప్రయాణిస్తున్న భార్య, చిన్న కుమారుడు ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. ప్రస్తుతం వారు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

# సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



**బెజ్జూర్, జూలై 22 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలో సిర్పూర్ నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాచకొండ శ్రీ వర్ధన్, ఆదివాసి నాయకులతో కలిసి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసుల హక్కులను దృష్టిలో పెట్టుకొని జీవో 49 రద్దు చేస్తున్నట్టు తెలంగాణ సర్కార్ నిర్ణయం తీసుకుందన్నారు. ప్రజల ప్రభుత్వం ప్రజాప్రభుత్వం ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జీవో నెంబర్ 49 రద్దు చేస్తూ తీసుకున్న నిర్ణయం హర్షించదగ్గ విషయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాకే పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆదివాసీల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కుడుప విశ్వేశ్వర్, శంకర్, బాబాజీ, రాజారాం ఆదివాస సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# విద్యుదాఘాతంతో యువకుడు మృతి



**ఆసిఫాబాద్, జూలై 22 (ప్రభాత సమాచారం)**

కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం భట్పల్లి గ్రామానికి చెందిన మేకల సురేష్ (18) మంగళవారం ఇంట్లో ఫ్యాన్ ఫిట్ చేస్తుండగా కరెంట్ షాక్ తగిలింది. వెంటనే కుటుంబ సభ్యులు సురేష్ ను కాగజ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ధర్యాప్తు చేస్తున్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**ఆసిఫాబాద్, జూలై 22 (ప్రభాత సమాచారం)**

ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభు త్వ లక్ష్యం అని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్‌రావు అన్నా రు. టైగర్ కన్జర్వేషన్ రిజర్వ్‌కు సంబంధించిన జీవో నంబర్ 49ని ప్రభుత్వం నిలుపుదల చేసిన సందర్భంగా మంగళవారం జిల్లా కేం ద్రంలోని డీసీసీ కార్యాలయం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు జూపల్లి కృష్ణారావు, సీతక్క, కొండా సురేఖ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిసి మాట్లాడుతూ ఆదివాసి గిరిజనులకు అన్యాయం జరగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ప్రజల మనోభావాలను ప్రభుత్వం గౌరవిస్తుందని ఎందుకు నిదర్శనం జీవో నిలుపుదలనే అన్నారు.జీవో నిలుపుదలపై రాద్ధాంతం చేయడం సరికాదని హితవు పలికారుఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్, వాంకిడి, కెరమెరి మండల అధ్యక్షులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆ జీవో అమలు చేస్తే మొదటి రాజీనామా నాదే..!



- ప్రతిపక్షాలు ఆదివాసీలను తప్పుదోవ పట్టిస్తున్నాయి..
- ముఖ్యమంత్రి ప్రకటించిన అనవసరంగా గందరగోళం సృష్టిస్తున్నాయి
- ఆదివాసీలు తప్పుడు ప్రచారాలను నమ్మవద్దు
- కుమ్రంభీం కన్జర్వేషన్ రిజర్వ్‌గా ఏర్పాటు అంశం బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలోనే చర్చకు వచ్చి ఆమోదించారు..
- రాజకీయ లబ్ధి కోసం ఆదివాసీలను రెచ్చగొట్టొద్దు
- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఖానాపూర్, జూలై 22 (ప్రభాత సమాచారం)**

తెలంగాణలోని కవ్వాల్ టైగర్ రిజర్వ్‌ను మహారాష్ట్రలోని తడోబా అంధేరి టైగర్ రిజర్వ్‌తో కలిపే టైగర్ కారిడార్ ప్రాంతాన్ని కొమ్రం భీమ్ కన్జర్వేషన్ రిజర్వ్‌గా ఏర్పాటు చేసందుకు ఉద్దేశించిన జిఓ 49ను గిరిజనుల ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం జిఓ అమలును నిలిపి వేసిందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నంత కాలం జిఓ అమలు కాదన్నారు. ఒక వేల ఆ జీవో అమలు చేస్తే ఎమ్మెల్యే పదవికి మొదటగా తానే ఆదివాసుల పక్షాన రాజీనామా చేస్తానని ప్రకటించారు. మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జీవో నిలిపి వేతపై ప్రతిపక్ష ఎమ్మెల్యేలు అనవసర రాద్ధాంతం చేయడం సబబు కాదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై తమకు పూర్తి విశ్వాసం ఉందని అయన అన్నారు. జీవో అమలు విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టంగా అమలు కాదని చెప్పారని ఆదివాసులు ఇతరులు చెప్పే మాటలు విని మోసపోవద్దని అయన అన్నారు. కొంత మంది రాజకీయ లబ్ధి కోసం ఆదివాసీలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. ఆదివాసీల జీవితాలతో రాజకీయాలు చేయడం సరికాదన్నారు. స్థానిక ఎన్నికల్లో లబ్ధిపొందాలని జీవో 49పై లేనిపోని అపోహలు సృష్టిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి స్పష్టంగా హామీ ఇచ్చినా కొందరు తమ స్వార్థ రాజకీయాల కోసం తప్పుడు ప్రచారం చేయడం సరికాదన్నారు. కొమ్రంభీమ్ కన్జర్వేషన్ రిజర్వ్‌గా ఏర్పాటు అంశం బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలోనే చర్చకు వచ్చిందని అప్పుడే అమోదించారని, ఇది బీఆర్ఎస్ నాయకులు గుర్తు పెట్టుకోవాలని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు.



## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### పిడుగుపాటుకు గురికాకుండా చర్యలు చేపట్టాలి

### ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, జూలై 22 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఒక ప్రకటనలో తెలిపా రు. పిడుగు పాటుకు గురికాకుండా అప్రమత్తతతో ఉండి తగు చర్యలు చేపట్టాలని, టోల్ ఫ్రీ నెంబర్‌కి సలహాలు, సూచనలు, సందేహాల నివృత్తి కోసం టోల్ ఫ్రీ నెంబర్ 18004251939కు కాల్ చేయాలని సూచించారు. పిడుగుల బారి నుంచి రక్షణ కోసం కొన్ని జాగ్రత్తలు పాటించాలన్నారు.

# విద్యార్థులు క్రీడల్లో రాణించాలి



### ఐటీడీఏ పీఓ ఖుష్బూ గుప్తా

### జాతీయ స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు సన్మానం

**ఉట్నూర్, జూలై 22 (ప్రభాత సమాచారం)**

గిరిజన విద్యార్థులు క్రీడల్లో రాణించాలనీ ఐటీడీఏ పీఓ ఖుష్బూ గుప్తా సూచించారు. రాష్ట్ర స్థాయిలో పాల్గొని జాతీయ స్థాయిలో ఎంపికైన గిరిజన విద్యార్థులకు మంగళవారం ఉట్నూర్ ఐటీడీఏలోని పీఓ క్యాంపు కార్యాలయంలో పీఓ సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా పీఓ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ.. మండల కేంద్రంలోని బాలుర ఆశ్రమ క్రీడా పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రమోద్, కిరణ్, సాయిరాం, జగ్జీవన్‌లు రాష్ట్ర స్థాయిలో హాకీ పోటీలలో పాల్గొని ప్రతిభ కనబ రచడం అభినందనీయమన్నారు. 28 నుంచి ఆగస్టు 8 వరకు చెన్నైలో జరిగే జాతీయ స్థాయిలో సబ్ జూనీయర్ విభాగంలో పాల్గొంటారన్నారు. జాతీయ స్థాయిలో సైతం ప్రతిభ కనబ రచి భవిష్యత్ మంచి స్థానంలో ఉండాలని ఆకర్షించారు. పీఓ వెంట ఐటీడీఏ డీడీ తానాజీ, ట్రైబల్ స్పోర్ట్స్ ఆఫీసర్ పార్థ సారధి, పీడీ హేమంత్, కోచ్ శేఖర్ ఉన్నారు.

విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

### విద్యార్థి దశ నుంచే చట్టాలపై

## అవగాహన అవసరం

**కోటపల్లి, జూలై 22 (ప్రభాత సమాచారం)**

విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన అవసరమని చెన్నూరు కోర్టు సివిల్ జడ్జి పి. రవి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, తల్లి గర్భం నుంచి భూగర్భంలోకి వెళ్లేంత వరకు ప్రతి ఒక్కరిపై చట్టాల ప్రభావం ఉంటుంద న్నారు. లింగనిర్ధారణ పరీక్షలను నేరాలుగా భావించడం జరుగుతుందని దీంతోనే గర్భంలో శిశువు ఉన్న ప్పటి నుంచే చట్టాల రక్షణ కనబడుతుందన్నారు. మనిషి సాధించాలనుకుంటే ప్రయత్నం చేస్తే కానిది ఏది లేదని, జీవితంలో చదువు ముఖ్యమని, చదువుతోనే జీవితాల్లో మార్పు వస్తుంద న్నారు. హక్కులు, చట్టాలు, ఆర్టికల్ 19 ప్రకారం స్వేచ్ఛగా మాట్లాడుకునే హక్కులు, పేద ప్రజలకు ఉచిత న్యాయ సలహాలు, లోక్ అదాలత్ తదితర అంశాలపై ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు రూరల్ సీఐ బన్సీలాల్, పోక్సో కోర్టు స్పెషల్ పబ్లిక్‌ప్రా సిక్యూటర్ రాంబాబు, ఎస్ఐ రాజేందర్, న్యాయవాదులు మహేష్, పున్నం, రాజేష్,నాగులు, వ్యవసాయాధికారి సాయికృష్ణరెడ్డి, పంచాయతీ కార్యదర్శి సందీప్, సీనియర్ ఉపాధ్యాయుడు సలీం, విద్యార్థినీలు పాల్గొన్నారు.





### జిల్లాలో యూరియా

## కొరత లేదు

### కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు తప్పవు - డీఏవో చత్రు నాయక్

**మంచిర్యాల, జూలై 22 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో యూరియా కొరత లేదని, ఈ సీజన్‌కు కావలసిన ఎరువులను దఫ దఫాలుగా ముందే జిల్లాకు తీసుకువస్తున్నామని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి చత్రు నాయక్ అన్నారు. రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా మంగళవారం మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని ముల్కల్ల రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సరిపడా యూరియా జిల్లాలో మార్క్ ఫెడ్ ద్వారా పంపిణీ జరుగుతుందని, రైతు ఆధార్ కార్డుతో ఈపాస్ మెషీన్ ద్వారా యూరియా కొనుగోలు చేయాలన్నారు. పొలం గట్లవెంట కంది పంటను, కూరగాయలు వేస్తే రైతు కుటుంబానికి అదనపు ఆదాయం సమకూరుతుందనీ, సంప్రదాయ పంటలైన వరి, పత్తి పంటలు కాకుండా పప్పు దినుసులు వేయాలన్నారు. ప్రస్తుతం సబ్సిడీ ఉన్న ఆయిల్ పామ్ పంటలు వేసేందుకు రైతులు ముందుకు రావాలని కోరారు. జిల్లాలో వ్యవసాయ భూమి ఉన్న ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు చేసుకోవాలనీ జిల్లా వ్యవసాయ అధికారి చత్రు నాయక్ కోరారు. ఎక్కడైతే భూమి ఉన్నదో సమీప రైతు వేధికలో నమో దు చేసుకోవాలని, తద్వారా కేంద్ర ప్రభుత్వం పథకాల వల్ల వచ్చే లబ్దిని రైతులు పొం దగలరని సూచించారు. ఈ వ్యవసాయ శాఖ ఏడిఏ అనిత, హాజీపూర్ ఏ ఓ క్రిష్ణ, ఆత్మ డైరెక్టర్ కుమార్ యాదవ్, ఫెర్టిలైజర్ డీలర్స్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రావు ఇతర డీలర్స్, ముల్కల్ల గ్రామ అభ్యుదయ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్ గోండ్ సేవ సమితి జిల్లా అధ్యక్షుడిగా శంకర్

**బోథ్, జూలై 22 (ప్రభాత సమాచారం)**



మండలంలోని పట్నా పూర్ గ్రామానికి చెందిన అడ్వొకేట్ పంద్రం శంకరు రాజ్ గోండ్ సేవా సమితి జిల్లా అధ్యక్షుడిగా ఎన్నిక య్యారు. ఈనెల 27న హైదరాబాద్ రాష్ట్ర అధ్యక్షుడు సోయం బాపూ రావు సమక్షంలో ఆయన ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఆయన ఎన్నికపట్ల ఆదివాసీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.